# నాయనార్లు - శివభక్తులు

డా॥ ఆళ్ళ అప్పారావు



Devullu.com

తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

# నాయనార్లు - శివభక్తులు

రచయిత

డా॥ ఆళ్ళ అప్పారావు

ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

2017

# ముందుమాట

శివారాధన ప్రాధాన్యంగా కల్గిన భక్తిమార్గాన్ని శైవం అంటారు. ఈ శైవ సంప్రదాయం తమిళ ప్రాంతంలో క్రీ.శ. నాలుగైదు శతాబ్దాల నుంచి కనిపిస్తూ ఉంది. ఈ భక్తి సంప్రదాయంలో క్రీ.శ. ఎనిమిది, పది శతాబ్దాల మధ్య అరవైముగ్గురు శివభక్తాగ్రేసరులు వెలసినారు. వీరిని నాయన్మారులని, నాయనార్లని అంటారు. శేక్కిలార్ రచించిన పెరియ పురాణం వీరి మాహాత్మ్యాలను వర్ణించింది. ఈ శైవమతమే కన్నడ ప్రాంతంలోను, తెలుగు ప్రాంతంలోను వీరశైవంగా విస్తరించింది. బసవపురాణం, పండితారాధ్య చరిత్ర ఈ శైవమత పారమ్యాన్ని తెలిపే మహద్గ్రంథాలు.

నాయనార్లు ఒక్కొక్కరు ఒక్కొక్క మార్గంలో శివుణ్ణి అర్చించారు. వీరు బ్రహ్మచర్యాది నాలుగు ఆశ్రమ ధర్మాలు పాటిస్తూ వచ్చారు. ఈ శైవసంప్రదాయాన్ని పాటించిన భక్తులు కులభేదాలను పాటించరు. తమ తమ వృత్తిధర్మాలను పాటిస్తూ శివభక్తి తత్పరులై ఉంటారు. భక్తికోసం ఇతరులమీద ఆధారపడకుండా స్వతంత్ర జీవనం చేస్తారు. నాయనార్లు మహిమలు చూపించి తమ ధర్మవ్యాప్తికి కృషి చేశారు. తాము నమ్మిన శివధర్మవ్యాప్తికోసం ఆవేశం పెంచుకొన్న సందర్భాలు కనిపిస్తాయి.

నాయనార్లు – శివభక్తులు అనే ఈ గ్రంథంలోని ప్రతికథ శివభక్తి పారమ్యాన్ని తెలుపుతూ ఆసక్తిదాయకంగా ఉంటుంది. శివునిపట్ల విశేష భక్తిని ప్రకటించిన కొందరు నాయనార్ల, కొందరు శివభక్తుల, మరికొందరు

# NAYANARLU - SHIVABHAKTULU

By

**Dr. Alla Apparao**

T.T.D. Religious Publication Series No: 1257

© All Rights Reserved

*First Edition : 2017*

*Copies : 1000*

*Published by :*
**Sri ANIL KUMAR SINGHAL**, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

***D.T.P:***

Publications Division,

T.T.D, Tirupati.

*Printed at :*
Tirumala Tirupati Devasthanams Press,
Tirupati.

## 1. మల్లికార్జున పండితారాధ్యుడు

పరమశివుడు ఒకనాడు కైలాసంలో నందీశ్వరునితో ఇలా అన్నాడు. నీవు భూలోకంలో బసవేశ్వరునిగ జన్మించి, క్షీణించిపోతున్న శైవమతము నుద్ధరించమని ఆనతిచ్చినాడు. శివాజ్ఞ ననుసరించి భూలోకంలో నందీశ్వరుడు బసవేశ్వరునిగ అవతరించాడు. అంతట శివుడు ఆలోచించి నందీశ్వరునికితోడు, మల్లికార్జునుడని దక్షారామంలో భీమనపండితుడు, గౌరాంబలకు జన్మించినాడు.

కారణజన్ముడయిన ఆ శిశువు సమస్తవిద్యలను నేర్చుకొనినాడు. దక్షారామానికి దగ్గరలో 'కోటిపల్లి'లోగల మహాపండితుడైన 'ఆరాధ్యదేవుని' తన గురువుగ స్వీకరించినాడు. కొంతమంది పండితులు ఇతని పాండిత్యాన్ని ఎగతాళి చేసినారు. అతడు కొందరు మహాభక్తుల చరిత్రలను వివరించి వారిని నోరెత్తనీకుండ చేసినాడు. దానితో అతడు మానవమాత్రుడుకాదని, పరమేశ్వరుడేయని అందరూ చెప్పుకోసాగినారు.

'మహాదేవయ్య' అనే మరో వీరశైవభక్తుడు దక్షారామంలో ఉండేవాడు. ఒకసారి అనుకోకుండా శివపూజకై సేకరించిన పుష్పాలను తనపెరటిలో ఉంచినాడు. అతడు తిరుగుతున్న సమయంలో పొరపాటున అది కాలికి తగలగా, శివాపచారం జరిగిందని ఆ కాలిని తనకత్తితో నరికివేసినాడు. ఈ వార్త విని దక్షారామ ప్రజలందరూ గుంపులు గుంపులుగ రాగా, అంతట మల్లికార్జునపండితుడుకూడ వచ్చినాడు. మహదేవయ్య పూజామందిరంలో గల వెలుగుచున్న దీపపుకుందెలోగల నూనెనుతీసి నరికిన కాలును అతికించినాడు. ఆ సంఘటన గాంచిన ప్రజలు మల్లికార్జున పండితుని కీర్తి దశదిశలా వ్యాపింపజేయగా అనేకులు అతనికి శిష్యులయినారు.

## 2. హలాయుధుడు

పరమేశ్వరుడు మహాశివభక్తుడైన హలాయుధుని పరీక్షింపదలచినాడు. తనకు మరో భక్తుడయిన 'చిరుతొండనంబి'తో కలిసి జంగమరూపంలో

శైవధర్మ ప్రచారకుల మాహాత్మ్యాన్ని తెలిపే నలభై అయిదు కథలు ఈ పుస్తకంలో ఉన్నాయి. నాయనార్లు – శివభక్తులు అనే ఈ గ్రంథాన్ని వ్రాసిన డా॥ ఆళ్ళ అప్పారావుగారు అభినందనీయులు.

తిరుమల తిరుపతి దేవస్థానములు స్వీయముద్రణగా అందిస్తున్న ఈ గ్రంథం ధార్మిక తత్పరులైన పాఠకుల ఆదరణ పొందుతుందని ఆకాంక్షిస్తున్నాము.

*సదా శ్రీవారి సేవలో...*

**కార్యనిర్వహణాధికారి**
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

నేర్పుగలవాడు. అన్ని పనులు చేయుచుండెడివాడు. బాగా ధనాన్ని సంపాదించేవాడు. కొంత తన అవసరాలకుపయోగించుకొనేవాడు. మిగత ధనం శివభక్తులకోసం ఖర్చు చేసేవాడు.

అయితే బ్రహ్మయ్య 'కిన్నెర' అనే సంగీతవాద్యకారుడు. వీణను మీటుతూ పాడుటలో మంచి నేర్పుకలవాడు. అందుచే అతనికి 'కిన్నెర బ్రహ్మయ్య' అని పిలిచేవారు. కిన్నెర బ్రహ్మయ్య కీర్తి లోకమంత వ్యాపించింది. బ్రహ్మయ్య మహాభక్తుడుగా కీర్తిగాంచినాడు. అప్పటికే పేరుగాంచిన 'బసవేశ్వరు'ని దర్శింపవలెనని ఒక శుభదినాన, బసవేశ్వరుని బ్రహ్మయ్య దర్శించినాడు. అంత బసవేశ్వరు డాతని నాదరించి తనయింట ఉండమనినాడు. వారు నిత్యం శివుని గురించే మాటాడుకుంటూ, దేవాలయాల చుట్టుపక్కల వాటిని దర్శిస్తూ కాలం గడుపుతున్నారు.

ఒకనాడు ఆ ఊరి శివాలయంలో శివతత్త్వం గురించి చర్చ జరుగుతుండినది. బ్రహ్మయ్య ఆ చర్చ జరుగుతున్నచోట కూర్చుండినాడు. ఎవరో రాజభటుడు బసవేశ్వరుని గూర్చిరాగా అతడు వెడలిపోయినాడు. అంతలో ఒక గొఱ్ఱె ఎక్కడినుండో పరుగెత్తుకు వచ్చి అందరిని దాటుకొని, శివలింగం చాటుకుపోయి దాక్కొన్నది. దాని వెనుకనే వచ్చిన గొఱ్ఱెలకాపరి దాని నీయమనినాడు. అంతట అది శివుని శరణుకోరింది కావున దానిని నీకిచ్చుట జరగదనినాడు. దాని ఖరీదెంతో చెప్పమనగ, 'వేయినాణేలు'గ కాపరి చెప్పినాడు. మరి బ్రహ్మయ్య చేతిలో చిల్లిగవ్వలేదు. అంతట శివుని ప్రార్థింప అతని చేతిలో నాణేల వర్షం కురిసింది. ఆ డబ్బును ఆ కాపరికివ్వగా, గొఱ్ఱెను వదలిపెట్టి కాపరి తన ఊరికి పోయినాడు.

ఆ ఊరి 'బిజ్జలిమహారాజు' శివాలయానికి తన పత్నితో, పరివారంతో వచ్చినాడు. బ్రహ్మయ్యకు సాష్టాంగనమస్కారం చేసినాడు. అంతట ప్రజలందరు పరమేశ్వరునికి, బ్రహ్మయ్యకు, మహారాజుకు జేజేలు పలికినారు.

హలాయుధుని ఇంటికి వచ్చినాడు. హలాయుధుడు వారిని సాదరంగ ఆహ్వానించినాడు. షడ్రసోపేతమయిన భోజనం, ఏర్పాటు చేసినాడు. రాత్రికి పడుకొనేముందు 'ఇష్టాగోష్ఠి' నేర్పాటు చేసినాడు. హలాయుధుడు వచ్చినవారు ఎవరో తెలియక, వారివద్ద చిరుతొండనంబి గురించి ప్రస్తావించినాడు, అతడు తనకుమారునిచంపి శివునికర్పించినాడు. వైశ్యుడయినను తానుకూడ ఆ మాంసం భుజించినాడు. మరి మాంసం తిన్న శివుడు దేవుడు ఎట్లు అవుతాడు? అని తీవ్రంగా మాట్లాడినాడు.

ఆ మాటలు విన్న చిరుతొండడు తలదించుకొనినాడు. పరమశివుడు తికమకపడుతూ మనసులో తన భార్య పార్వతిని తలచుకొనినాడు. అంతనామె ఓ ముత్తైదువగ వారి ఎదుట ప్రత్యక్షమయింది. అంత హలాయుధుడు "తల్లీ! నీవు వేళకానివేళలో వచ్చితివి. ఈ దాసునితో పని ఏమున్నదనినాడు. అంతట పార్వతి నిజరూపంలో కన్పించింది. ఆ జంగమ వేషధారి పెద్దాయన పరమేశ్వరుడనినాడు. మరో ఆయన 'చిరుతొండనంబి' అని చెప్పినాడు. "చిరుతొండనిభక్తి మూఢభక్తి అంటున్నావు. పరమేశ్వరుని మెప్పించు నిశ్చలభక్తి కావలయునుగాని, ఏ పద్ధతైతేనేమి? అతని పద్ధతి మరియు నీ పద్ధతియు మంచిదే. ఇక సందేహాలను వదలి, పరమేశ్వర భక్తుడవై సర్వశుభాలు పొందుమని పార్వతి దీవించింది. అంత నిజరూపం ధరించిన శంకరుని చెంత నిలిచింది.

తరువాత హలాయుధుడు, నిజరూపం ధరించిన చిరుతొండనంబి, ఆ ఆదిదంపతుల కనేక విధాలుగ మొక్కినారు. అంతట శంకరుడు 'భక్తులారా! మీ నిష్కల్మష భక్తికిమెచ్చినాను. ఇక మీరు నాతో రండు, కైలాసానికి పోవుదమని' వారిని కైలాసానికి తీసుకుపోయినాడు.

## 3. కిన్నెర బ్రహ్మయ్య

కర్ణాటకదేశంలో 'పోడూరు' అను పట్టణంలో 'బ్రహ్మయ్య' అనే శివభక్తాగ్రగణ్యుడుండేవాడు. అన్ని కులవృత్తులలో బ్రహ్మయ్య మంచి

అతని మాటలాలకించి ఇరువురు ఆశ్చర్యమొందినారు. అంత కలకేత బ్రహ్మయ్య నేల త్రవ్వి ఒక పెద్ద మట్టిగడ్డను చేతిలో పట్టుకొనినాడు. అంతలో అదొక కాంతితో మెరిసే బంగారు ముద్దగ మారింది. దానిని చూచి బ్రహ్మయ్య, బసవేశ్వరులు అతని పాదాలపైపడి అనేకవిధాల ప్రార్థించినారు.

## 5. కన్నడ బ్రహ్మయ్య

బసవేశ్వరుడు నివసించే కళ్యాణపురానికి ఉత్తరదిశగా ఒక పేటలో కన్నడ బ్రహ్మయ్య అను ఒక పరమశివభక్తుడుండేవాడు. తన కుటుంబాన్ని పోషించుకునేంత సరిపడు ధనముండినా, అది జంగమార్చనకు సరిపోయేదికాదు. అందుచేత 'దొంగతనము'నే వృత్తిగ ఎంచుకొనినాడు. అయితే అతడు శివభక్తుల ఇళ్లల్లో దొంగతనం చేసేవాడుకాడు. ఆ విధంగా వచ్చిన ధనంతో తన ఇంటికి ఏవేళ ఎందరు భక్తులు వచ్చినా వారికి తృప్తిగా భోజనం పెట్టేవాడు. బట్టలుకూడ పెట్టి మరీ సాగనంపేవాడు.

కన్నడ బ్రహ్మయ్య రాత్రివేళలేగాక, పగటివేళల్లో కూడ దొంగతనం చేసేవాడు. విచిత్రమేమిటంటే అతడు ఏయింటిలో యే వస్తువును దొంగలించి తీసుకొనిపోయేవాడో వెంటనే ఆ వస్తువు యథాపూర్వకముగ ప్రత్యక్షమయ్యేది. అసలు ఆ యింటిలో దొంగతనం జరిగినట్లు తెలిసేది కాదు. ఈ విధంగా వచ్చిన ధనాన్ని కొంతయినా తను వినియోగించుకొనక, అంతా భక్తులకే ఉపయోగించేవాడు.

ఒకనాడతని యింటికి ఒకేసారి నూరుమంది భక్తులు భోజనానికి వచ్చినారు. తన ఇంటిలో ఏమీలేదు. చేతిలో డబ్బులేదు. ఇక తన సంచిలో దొంగతనం చేసేందుకు పయోగించే పనిముట్లను తీసుకొని, బసవేశ్వరుని వద్దకు వెళ్ళినాడు. బసవేశ్వరునితో జరిగిన విషయంచెప్పి, రాజుగారి కోశాగారాన్ని దొంగిలిస్తానని దారి చూపుమనినాడు. బసవేశ్వరుడు దారిచూపి, ఇతడు ఏ విధంగా దొంగతనం చేస్తాడో చూతామని అతని ననుసరించినాడు.

# 4. కలకేత బ్రహ్మయ్య

కిన్నెర బ్రహ్మయ్య కాలంలోనే 'కలకేతబ్రహ్మయ్య' అనే శివభక్తుడుండేవాడు. అతడు జంగమవేషంలో ఇంటింటికి బిచ్చమెత్తుతుండేవాడు. వచ్చినదానిని భక్తబృందాలకు సంతర్పణ గావిస్తూ జీవించేవాడు. ఒకనాడు ఒక పరాయి దేశంనుంచి ఒక వ్యక్తి వచ్చినాడు. అతడు తన యింటి అరుగుపై కూచొని ఆయాసంతో మూలుగుతుండినాడు. బ్రహ్మయ్య అతనికి కల్గిన ఆయాసాన్ని తీర్చే సపర్యలుచేసి, ఎందులకు వచ్చినట్లు? అని ప్రశ్నించినాడు. అందుల కాతడు కిన్నెర బ్రహ్మయ్య అనే శివభక్తుని దర్శనానికై వెళ్ళుతున్నానన్నాడు. ఈ మార్గమధ్యంలో ఈ అరుగుపై విశ్రమించితి నన్నాడు. పరమేశ్వరుని అనుగ్రహించే బంగరు నాణేల నీయగల కిన్నెర బ్రహ్మయ్య తనకేమైన నాణేలిస్తాడేమోయని, మరి అతని ఇల్లు ఇంకెంత దూరమని అడిగినాడు.

అంత కలకేత బ్రహ్మయ్య, ఆ ధనాన్ని నేనే యిస్తానని చెప్పినాడు. తన కంచు గంటను ఎడమచేతను పట్టుకొన్నాడు, కుడిచేత ఒక కర్రతో ఆ గంటమీద కొట్టినాడు. వెంటనే జలజలమని కొన్ని బంగరునాణేలు రాలినాయి. మరల మరల కొట్టగ నిలువెత్తు బంగారుకణికలు రాసులై కుప్పలుగ పడినాయి. అంతట ఆ పరదేశి ఆ కణికలను తాను మోయగలిగినన్ని ఒక పెద్దమూటకట్టి భుజంమీద పెట్టుకొని వెళ్ళిపోయినాడు.

అప్పటికే కలకేత బ్రహ్మయ్యయొక్క మహత్తును బసవేశ్వరుడు తెలిసికొన్నాడు. అతనిని చూడవలెనని కిన్నెర బ్రహ్మయ్యతో అతని యింటికి వెళ్ళినాడు. కలకేత బ్రహ్మయ్య వారిరువురిని సాదరంగా ఆహ్వానించినాడు. బసవేశ్వరునితో "అయ్యా, కిన్నెర బ్రహ్మయ్య మహిమలను ఈ మధ్యనే తెలిసికొంటిని. ప్రతిదినము పరమేశ్వరుడు ఆయనకు బంగరునాణేలిస్తాడట. దానితో నిత్యాన్నదానంకూడ చేస్తాడట. మీరు కళ్యాణపురం వెళ్ళినాక, బ్రహ్మయ్యగారితో మేము కూడ తగు సహాయం చేస్తామని చెప్పమనె"ను.

కట్టెలకై వెళ్ళినని చెప్పినాడు. అతిథులందరిని మీరు స్నానం ముగించుసరికి అతడు ఇంటికి చేరునని చెప్పింది. అంతట బసవేశ్వరుడు ఆ యింటిలో పూజామందిరం లోపలికి వెళ్ళినారు. అచట శివలింగం వద్ద రెండు బంగారు నాణెములుంచి, పూజ చేసినట్లుగ కూచొని కొంతసేపయ్యాక బయటకు వచ్చినాడు. అంత మారయ్య భార్యతో తను ఓ పనిమీద బయటకు వెళ్తున్నానని చెప్పి వెళ్ళిపోబోగ, బసవేశ్వరుని కోరికపై అతనికి అంబలి వడ్డించింది. మారయ్య భార్య పెట్టిన అంబలిత్రాగి బసవేశ్వరు డాశ్చర్యపోయినాడు. అది నిజంగానే అమృతంగా ఉందని, మారయ్య భక్తిమహిమ అయి ఉండునని అనుకొని బయలుదేరినాడు.

అంతలో బరువైన కర్రలమోపు నెత్తుకొని మారయ్య ఇంటికి వచ్చినాడు. అతని భార్య వారికి భోజనం పెట్టుట చూచి ఎంతో ఆనందించినాడు. వేగంగా స్నానంచేసి, పూజమందిరం లోపలికి వెళ్ళి చూడగా శివలింగంవద్ద బంగారు నాణేలున్నవి. భార్యనడుగగా తనకేమి తెలియదన్నది. మన దారిద్ర్యాన్ని చూచి ఈ నాణేలుంచిపోయినాడని భార్యతో ఎగతాళిగ అన్నాడు.

తాను ఇంతకుముందు శివలింగ అభిషేకంచేసిన 'పావననీటి'ని అరచేతపోసుకొని, కట్టెలమోపుపై చల్లగ, ఆ కట్టెలు వెంటనే బంగారు కడ్డీలుగ మారినవి. వాటిని, స్నేహితుల సహాయంతో ముక్కలు ముక్కలుగ చేసి, నాణేనికి వేయిరెట్లు విలువగల ఆ ముక్కలను మూటలుగ కట్టించి, ఒక్కొక్క మూటను ఇచ్చి ఒక్కొక్క భక్తునికి సాష్టాంగ నమస్కారంచేసి, వారిని సగౌరవంగ పంపించినాడు.

వారందరు మారయ్య మహిమకు ఆశ్చర్యం చెంది, మర్నాడు బసవేశ్వరుని దర్శించి జరిగిన విషయం చెప్పినారు. బసవేశ్వరుడు తను చేసిన పనికి సిగ్గుపడి, మారయ్య భక్తికాశ్చర్యపడి అతని ఇంటికి వెళ్లినాడు. అతని పాదాలపై పడి నమస్కరించినాడు. అంతట మారయ్య బసవేశ్వరుని సవినయంగా పైకిలేవనెత్తి అందరం ఒక్కటే - శివభక్తులమని ఓదార్చినాడు.

బ్రహ్మయ్యలోపలి కోశాగారం గోడను త్రవ్వేవాడు. అంత మట్టిగడ్డలు బంగారు ముద్దలై ఒక పక్క పడుచుండెడివి. కాని బ్రహ్మయ్య వాటిని ముట్టుకొనక లోపలికి వెళ్లి అచటగల ధనపుసంచుల మూతులువిప్పి కావలసిన ధనాన్ని తీసుకొనుచుండేవాడు. ఆశ్చర్యంగా మరల ఆ సంచులు అట్లే నిండుచుండెడివి. బసవేశ్వరుడు ఆ వింతను చూచి బ్రహ్మయ్యభక్తి ప్రభావాన్ని లోలోన మెచ్చుకొనుచుండేవాడు.

బ్రహ్మయ్య తన పనిముగించుకొని, గోడను తవ్వి రంధ్రంగుండా పైకి వచ్చేసరికి అతని వెనుక బసవేశ్వరుడు వచ్చేవాడు. అక్కడే ఉన్న రక్షకభటులు బసవేశ్వరుని పట్టుకోగా, బ్రహ్మయ్య తప్పించుకొని పోయేవాడు. బిజ్జలరాజు ముందు బసవేశ్వరుని ప్రవేశపెట్టినారు. రాజు ఒకింత ఆశ్చర్యమొంది, కోశాగారంలో ఉన్నడబ్బు సరిచూచుకోమన్నాడు అది సరిపోయింది. మరి తవ్వినచోట బంగరు ముద్దలు కన్పించినవి. పరమేశ్వరానుగ్రహం కన్నడ బ్రహ్మయ్యపట్ల ఏ విధంగ ఉన్నదో ఆశ్చర్యపోయి, క్షమాపణలు కోరినారు.

## 6. మోళిగ మారయ్య

మోళిగ మారయ్య అనే శివభక్తుడు, మహిమగల మడివేలు మాచయ్యకు బంధువు. ఈ మాచయ్య అతనివలననే శివదీక్షవహించినాడు. ఇతడు నిరుపేద. కఱ్ఱలు అమ్ముకొని జీవించేవాడు. ఆ ధనంతోనే తన యింటికి వచ్చిన భక్తులకు భోజనం పెట్టేవాడు. ఉన్నంతలో వారిని సంతృప్తి పరచేవాడు. కొందరు భక్తులు ఒకనాడు అతని యింటికి వచ్చి అతడు పెట్టిన అంబలిని కడుపారత్రాగినారు. మరునాడు వారు బసవేశ్వరుని ఇంటికిపోయి అతనుపెట్టిన కమ్మని విందునారగించినారు. అతనితో ఇష్టాగోష్టిగ 'నీ వెంత కమ్మని విందునిచ్చినను, అవి మోళిగ మారయ్య అంబలికి సరిరాద'నినారు. అయితే బసవేశ్వరుడు ఏమి మాటాడక, పోయి ఒకసారి రుచి చూచి వత్తునని వారితో బయలుదేరినాడు.

మారువేషంతో మారయ్య ఇంటికి బసవేశ్వరుడు వెళ్ళగ, మారయ్య ఇంటివద్దలేడు. అతని భార్యను అడుగగ అతడు సమీపంలోని అడవికి

ఒకనాడు ఒక చెడువాసన వస్తున్న చనిపోయిన 'మృగపక్షి' కళేబరాన్ని గడ్డితో కూరి చౌడయ్యవద్దకు తీసుకొచ్చినారు. ఇదొక భక్తుని శవం అనీ, బ్రతికించమన్నారు. చౌడయ్య ఈ కుట్రను గమనించినాడు. దానిని తన కత్తితో తాకగ అది 'జంగమ' ఆకారందాల్చి 'ఓం నమః శివాయ' అని జపిస్తూ అతని పాదాలపై పడింది. అంతట శివభక్తేతరులు అతని పాదములపై పడి క్షమించమనినారు.

## 8. ఏకాంత రామయ్య

ఏకాంత రామయ్య మహాబలశాలియైన శివభక్తుడు. ఇతడు అనేకమంది జైనమతస్థులకు శివదీక్షనిచ్చి శైవులుగ మార్చినాడు. ఇట్లుండగ ఒకనాడు ఒక జైనుడు ఏకాంత రామయ్యను కలిసినాడు. కథలువద్దు, శివునిగూర్చి నాకేమైన నిదర్శనం 'చూపుమన్నాడు. అంత రామయ్య మిక్కిలి కోపపడినాడు. అయితే ఆ జైనునితోబాటు, ఇతర జైనులను తీసుకువస్తే, నిదర్శనం చూపుతానని నాడు.

అంతట వేయిమంది జైనులురాగా, వారందరు రామయ్యతో జైనుల దేవాలయంలోకి ప్రవేశించినాడు. రామయ్య ఒక విగ్రహాన్ని కన్నెర్రజేసి తీవ్రంగ చూసినాడు. అది ముక్కలయి నేలపై పడింది. జైనులు భయంతో మాటాడక నిలుచుండినారు. "ఈ నిదర్శనం చాలునా? నాతో శివాలయానికి రండి. అచట నా తలను ఖండించి ఏడుదినములట్లే మొండెంతో ఉండి, ఎనిమిదవరోజున నాతలను మొండేని కతికించుకొంటానని నాడు. అంత వారందరు అతనితో శివాలయానికి వెళ్లినారు. అచట కిక్కురుమనకుండ కూర్చుండినారు.

ఏకాంత రామయ్య గర్భాలయంలోనికిపోయి, శివార్చనపూర్తి చేసుకొని వచ్చినాడు. జైనులకెదురుగనిలిచి, తన కంఠాన్ని కత్తితో నరకుకొనినాడు. అంత తెగిపోయిన తలను ఎడమచేతితోను, కత్తిని కుడిచేతితో ధరించి అట్లే ఉండినాడు. ఈ వార్త తెలిసి ఆ ఊరి మహారాజు బిజ్జలుడు, బసవేశ్వర

# 7. ముసిడి చౌడయ్య

పూర్వం కన్నడ దేశంలో 'ముసిడి' అనే పట్టణంలో 'చౌడయ్య' అనే గొప్ప శివభక్తుడుండినాడు. బసవేశ్వరుని ధర్శనంకోసం ఒకనాడు అతడు శిష్యులతో బయలుదేరినాడు. అతడు ఎప్పుడు ఒక కత్తిని ఆయుధంగా ధరించేవాడు. వారు నిరంతరం ప్రయాణం చేస్తూ ఒక అరణ్యం మధ్యలో వెళ్తూ అక్కడ విశ్రాంతి తీసుకోవాలనుకున్నారు. ఆరణ్యంలో ఎన్నో ముసిడి చెట్లున్నాయి. తన శిష్యులు అక్కడ ఆ ముసిడి పండ్లను తినాలనుకొని, చౌడయ్య అనుమతికోరినారు. చౌడయ్య తన కత్తిని ఆ చెట్లను తాకించినాడు. పిదప తన శిష్యులను ఆ పండ్లను తినమన్నాడు. ఆ పండ్లను శిష్యులు మొదట పరమశివునికి అర్పించినారు. తదుపరి తినగా అవి ఎంతో తియ్యగ ఉండినవి. ఇది తమ గురువుగారి ప్రభావమేనని ఎంతో ఆనందించినారు.

చౌడయ్య తన శిష్యులతో, కొన్నినాళ్లకు బసవేశ్వరుని దర్శించినాడు. బసవేశ్వరుడు చౌడయ్యను తన ఇంటివద్ద కొన్నాళ్ళు ఉండమనినాడు. చౌడయ్య అందులకంగీకరించినాడు. ఏదో పనిమీద ఒక భక్తుడు బసవేశ్వరుని దర్శించుటకై వచ్చినాడు. చౌడయ్యను చూచినాడు. ఇతడే తన కుమార్తెకు తగిన వరుడని తలంచినాడు. బసవేశ్వరునితో చెప్పి చౌడయ్యను తన కుమార్తెతో వివాహానికి ఒప్పించినాడు. అంత లగ్నం కూడ నిర్ణయించినాడు. లగ్నవేళ వచ్చి ఆశీర్వదించమని చెప్పి చౌడయ్య తన ఊరికి వెళ్లిపోయినాడు.

కొన్ని దినాలయ్యాక, చౌడయ్య లగ్నానికి సమీపంలో రెండురోజులుండనగ తన శిష్యులతో కన్యాదాత ఊరికి బయలుదేరినాడు. దారిలో ఒకశవాన్ని ఒక చనిపోయిన ఎద్దును తన మహిమచే బతికించినాడు. కన్యాదాత గృహానికి చేరుకొని వివాహం చేసుకొనినాడు. అయితే కళ్యాణనగరాన్ని చౌడయ్య భక్తిమహిమను చూచి అందరూ అసూయపడి, అతనిని పరిహాసం చేయసాగినారు.

బండిలోని అన్నప్రసాదానికి నమస్కరించినాడు. అపుడు అగ్ని అంతయు చల్లబడి ఉంది. వారి శరీరం, ఇళ్లు యథాస్థితికి వచ్చినవి. అపుడు బండిలోని అన్నాన్ని, బాచయ్య చేతులమీదుగ తీసుకొని, తిని అప్పటినుండి అతనికి అనుచరులైపోయినారు.

## 10. ఘంటాకర్ణుడు

తొలుత 'ఘంటాకర్ణుడ'ను పరమమాహేశ్వరుడు శివలింగాన్ని వివిధ పుష్పమాలికలచే పూజించుచుండేవాడు. అయితే ఆ పుష్పాలలోగల మకరంద బిందువులను సూర్యుడాకర్షించుచుండేవాడు. అందుకు ఘంటాకర్ణుడు మహాకుపితుడై "సూర్యుడా! శివుని పూజించగా వాడిపోయిన పుష్పాలు చంద్రసూర్యకాంతులచే నశించునుగాని భక్తపుంగవులు దానిని స్వీకరింపరు. అది అనర్హ కార్యమని ఆగమంబులు చెప్పుచున్నవి. ఆగదు విధికి విరుద్ధముగ నాచరించిన, నీవు తక్షణము కుష్ఠురోగపీడితుడవుకమ్మ'ని శపించినాడు.

అంత సూర్యుడు భయంతో ఘంటాకర్ణునికి మొక్కి 'అపరాధం జరిగింది. భూమిపైగల సకల పదార్థములనాకర్షించినట్లే తెలియక పూజించిన పుష్పాల మకరందాన్నాకర్షించితిని. నీవే నాకు దిక్కు! అనిదీనుడై ప్రార్థింప ఘంటాకర్ణుడు 'ఓయీ! మహా అందగాడైన గణనాథుండొకడుగలడు. అతని పాదములను కడిగిన నీటిచే నీ శరీరం చక్కనగు'నని అన్నాడు. ఆదిత్యుడు గణనాథుని పాదాలను కడిగిన నీటిని తాగి ఆరోగ్యవంతుడాయెను.

## 11. భీతుడు

పూర్వం నిరంతరం శివపూజాదురంధరుడైన ఒక ముని ఉండెడివాడు. అతనికి లేక లేక ఒక్క కుమారుడు కలిగినాడు. ఆ పిల్లవాడు పుట్టిననాటినుండి మనుష్యులు సమీపించ వచ్చినను, చివరికి గాలివీచినను ఎంతో భయపడుతుండేవాడు. అతడు పెద్దవాడయినకొలది ఆ ఏడ్పుకూడ పెద్దదయ్యేడిది. అతనికి 'భీతుడు' అని సార్థకనామమేర్పడినది. అతని స్థితిని

శివభక్తుడు వచ్చినారు. ఏకాంత రామయ్య రెండు పగళ్లు రెండురాత్రులు నిలచి, మూడవరోజు ఉదయం సింహనాదంతో నగర వీధులన్నీ తిరిగినాడు. ఎనిమిదవరోజు ఉదయమున మరల శివాలయానికి వెళ్లి ప్రజలముందుకు వచ్చినిలచినాడు. రామయ్య పలికినట్లే తలవెళ్లి మొండేనికి అతుకుకొనినది. ఈ సంఘటనతో జైనులందరు ఆశ్చర్యపడి, బసవేశ్వరుడు, బిజ్జలమహారాజు సమక్షంలో శివభక్తులుగ మారిపోయినారు.

## 9. బిబ్బ బాచయ్య

పూర్వము కన్నడ దేశంలో 'గొబ్బూరు' అనుగ్రామంలో 'బిబ్బబాచయ్య' అను మహాశివభక్తుడు ఉండినాడు. ఎక్కడయిన అన్నసంతర్పణాలు జరిగితే, అచటకు వెళ్ళేవాడు. అక్కడ భక్తులు తినగా మిగిలిన అన్నాన్ని ఒక బండికెక్కించి, తన గ్రామంలోని అన్నంలేని నిరుపేదలకు వడ్డించేవాడు.

బాచయ్య ఒకనాడు యథావిధిగా పొరుగూరుకు ఒక బండిని తోలుకుపోయినాడు. అచ్చట అన్నసంతర్పణ జరిగిన అనంతరం, మిగిలిన అన్నాన్ని బండికెక్కించుకొని తన ఊరుకువచ్చినాడు. బాచయ్య బండితోలుకొంటూ సమీపించినంతనే గ్రామస్థులు "ఎంగిలి అన్నాన్ని తెచ్చి మా అగ్రహార ఆచారాలను మంటగలుపుతున్నావని, అడుగు పెట్టుటకు వీలులేదని, వెనుతిరిగి పొమ్మన్నారు." అంతట బాచయ్య 'ఇది ఎంగిలి అన్నంకాదు, నిజమైన శంకరభక్తుల పాలిటి ఔషధం, నాదారికడ్డు రాకండ'నెను.

ఇక ఊరంతా ఆయనపై తిరగబడి, కొట్టేందుకు సిద్ధమయినారు. అంతట బాచయ్య మహాకోపంతో బండిలోని అన్నాన్ని దోసిలితో నిండుగతీసి, విసిరివేయసాగినాడు. ఒక్కొక్కమెతుకు నిప్పుకణిక అయి చురచుర కాల్చుటేకాక, ఆ నిప్పులు గ్రామంలోని వారియిండ్లపై పడినది. గ్రామమంత ఒక్కసారిగ కాలిపోసాగింది.

శరీరం, ఇళ్లు కాలిపోతున్నాయనే బాధతో తాముచేసిన నేరాన్ని క్షమించమని గ్రామస్థులు వేడుకొన్నారు. అంత బాచయ్య వారిని కరుణించి,

కొల్వగ, రుక్మిణీకాంతతో ఆనందంలో మునిగి తేలుతుండినాడు. అతడు మునివస్తున్న వార్త నెఱింగి రుక్మిణీ సమేతుడై ఎదురుగ పోయినాడు. దుర్వాసునికి మ్రొక్కి పూజలందించినాడు. తదుపరి ఆతిథ్యమొసంగినాడు.

భోజన సమయంలో రుక్మిణి సమస్త మధుర ఆహారాలను వడ్డించింది. దుర్వాసుడు ఈశ్వరార్పణజేసి, ప్రసాదం కొద్దిగతిని మిగిలినదానిని చూపుతూ కృష్ణునితో 'కృష్ణా! దీనిని నీవు కడుపార భుజించి కొంత నీ అవయవములన్నింటికి పూసుకొమ్మ'నెను. నీకు అది సర్వతోభద్రమగుననెను.

దుర్వాసమునీంద్రుని ఆజ్ఞ శిరసావహించి శ్రీకృష్ణుడు తినినంత, తిని తక్కినదానిని అన్ని అవయవాలు శరీరమునంత పూసుకొనెను. కాని అఱికాళ్ళయందు పూయకుండెను. దానిని కని మునికోపగించి 'ఓయీ! నీవు ఇంత తెలివిమాలిన పనిచెసితివేల? అరికాళ్ళయందు పూయవైతివి! అదియే నీకు ప్రాణాపాయస్థానంబు కాగలదు. ఒకబోయవాని నిశితబాణం, నీ అరికాలియందే గ్రుచ్చుకోగలదు; అదియే నీకు మృత్యువగు'నని శపించినాడు.

ఆ కారణంగా శ్రీకృష్ణుడు అవతారం చాలించిన కథ. అందరికి తెలిసినదే దుర్వాసుని ప్రసాదమహిమ నేమని కొనియాడగలం.

## 13. కక్కయ్య

కళ్యాణనగరంలో 'కక్కయ్య' అనుపరమ శివభక్తుడుండెడివాడు. ఆ నగరపుశివార్లలో ఒక చావడిలో, ఒక పండితుడు పామరజనాలతో కూర్చుండేవాడు. వారికి పురాణం చదివి వినిపిస్తూండేవాడు. అతడు ఎప్పుడు పురాణం చెప్పినా శంకరుడు కపాలపాణియై బిచ్చమెత్తేవాడు. విష్ణువు అష్టైశ్వర్యములతో తులతూగుతాడు. హరుడు శ్మశానమునంలో నివసిస్తాడు. హరి అలవైకుంఠపురములో నగరిలో సుందరభవనంలో నివసిస్తాడనియు – ఈ విధంగా హరియొక్క గొప్పతనం చెప్పును గాని హరుని గొప్పదనం

చూచి తండ్రి ఎంతో విచారించి ఎన్నోమందులు, వాడినాడు. ఇది శివభక్తివలన తొలగునని మంత్రతంత్రములకుపోదని కొంత నిరీక్షణ తర్వాత తెలిసికొనినాడు. అంతట ఆ బాలునికి శివలింగ భక్తునిగ చేసినాడు. ఆ బాలుడప్పటినుండి భయంలేనివాడై మహావీర భక్తుడై మెలగసాగినాడు.

ఇట్లుండ పరమశివుడాతనిని పరీక్షింపదలచినాడు. ఒకనాడాతడు శిరమున ధరించిన ప్రసాదపుష్పం, లోపల ఒక కీటకాన్ని కల్పించినాడు. ఆ మాయాకీటకం ఆతని పుట్టెకు రంధ్రమొనర్చి మెదడును తిని, క్రమక్రమంగ శరీరమందలి రక్తమాంసాలను తినివేసింది. అయినా ఆ మహాభక్తుడు చలింపలేదు. ఆ కీటకాన్ని చంపలేదు.

శివుడు మెచ్చి ప్రత్యక్షమై 'వత్సా! నీ అచంచలభక్తి భావానికి మెచ్చితిని, 'నీవు మరణము జయించెదవు 'లెమ్మనెను'. అంతట భీతుడు పరమేశ్వరునికి మొక్కి "దేవా! ఇదేమి న్యాయము నీవిచ్చిన మృత్యుత్వంతో హింసచేయను. హింసావిధి నీ భక్తులకు అర్హమగునా!' "బాలకా! నిన్నేపాపమూ అంటదు. పంచభూతములచే జీవులు పుట్టి వాటిచేతనే నశించుచున్నవి. ఆ పాపపుణ్యములువాటికంట నట్లే, మహిమాప్రసాదివగు నీకు అంటవు. కావున నేనొసంగిన 'మరణజయమును అంగీకరించుమనెను' శివాజ్ఞను భీతుడంగీకరించి నిరంతరం శివసన్నిధానంలో పరమానందం పొంది జీవించసాగినాడు.

## 12. దుర్వాసుడు

ముక్కోపి అయిన దుర్వాసమహర్షి ఒకనాడు శ్రీకృష్ణుని దర్శింప ద్వారకకు విచ్చేసినాడు.

అతనిని దూరంనుంచి చూచి, ద్వారపాలకులలో ఒకడు మునినాహ్వానింప వెళ్లినాడు. మరొకడు ఆవార్తను శ్రీకృష్ణునికి చెప్ప లోనికి వెళ్లినాడు. ఆ సమయంలో భగవానుడు ఏకాంతంగా కొంతమంది గోపికలు

వేమనారాధ్యుని ఆశీర్వాదం పొందుటకై వచ్చినాడు. అయితే వచ్చిన రాజకుమారునికి ఇంక ఆయుష్షులేదని త్వరలో చనిపోతాడని వేమనారాధ్యుడుకి తెలుసు. అందుకు అతనిని ఆశీర్వదించడానికి ఇష్టపడలేదు. చూడనట్లుగ ప్రక్కకు వెళ్లిపోయినాడు. రాకుమారుడు తనను సరిగ చూడలేదనుకొన్నాడు. మరల అతని ఎదుట సతీసమేతుడై నిలచినాడు. అయినను అతడు దీవింపకపోవుటచే, రాకుమారునికి బాగా కోపంవచ్చి నిష్టురంగమాటాడినాడు. ముందు జరగబోయేది రాకుమారునికి వివరించినాడు. అందుచే అతనిని దీవింపబుద్ధికాలేదనినాడు.

రాకుమారుడు ఆ మాటలు లెక్కచేయక తన భవనానికేగి, భార్యతో సుఖింపసాగినాడు. ఎక్కడినుండి వచ్చెనో మహా నాగుపాము, వచ్చింది. హంసతూలికా తల్పంపై నిద్రిస్తున్న అతనిని కాటువేసి తానును మరణించింది. రాకుమారుడు కెవ్వున కేకవేసినాడు. రక్తంకారుతున్న తన చేతిని, కిందిపడివున్న విషపునాగును చూచి నేలపై పడి మరణించినాడు. భార్య ఒక్కటే ఏడ్చుచుండినది. మహారాజు మంత్రగాళ్లను రప్పించినాడు. అయినా వారు బతికించలేక వేమనారాధ్యులు అపరశంకరులు ఆయనే బతికించగలరని చెప్పినారు. అంతట ఆ శవాన్ని వేమనారాధ్యుల ఇంటికి తీసుకువెళ్ళినారు.

అంతట వేమనారాధ్యుడు ముందు శవాన్ని మంచినీటితో కడుగుమన్నాడు. తర్వాత అచ్చటకు చేరిన భక్తుల పాదాలు కడగమన్నాడు. మరియు వారి కర్పించిన విభూతిని ఆ భక్తులు మెడలోని శివలింగముల ధూళిని ఆ నీటితో కలిపినాడు. ఆ ముద్దను ఆరాధ్యులవారు చేతితో పట్టుకొని, 'ఓం నమశ్శివాయ' అంటూపంచాక్షరీ మంత్రం పఠించింది. ఆ శవానికి తలనుండి పాదాలవరకు పూసింది. అంతట ఇంకా మిగిలిన ఆ మిశ్రభస్మము (బూడిద)ను రాజకుమారుని ముఖముపై చల్లి లే లెమ్మంది. రాజకుమారుడు లేచి కూర్చోగా అందరూ వేమనారాధ్యుని స్తుతించిరి.

ఒక్కనాడైన చెప్పక శ్రోతలకు నిరాశ పుట్టించుచుండినాడు. కక్కయ్య చాన్నాళ్లు ఓర్పు వహించి, చివరికొకనాడు వీర రుద్రావతారందాల్చినాడు. మహాతేజస్సుతో కోపిష్ఠియై ఎల్లరు ఆశ్చర్యంతో చూచుచుండగ పండితుని చేతిలోని పురాణగ్రంథాన్ని చించినాడు. అతనిని చిత్రహింసచేసి వధించినాడు. ఒక్కడైనను అతనిని వారింపజాలరైరి.

## 14. గురుభక్తాండారి

ఒకప్పుడు 'గురుభక్తాండారి' అను ఒక శివభక్తుడుండినాడు. ఒకనాడు అతడు అనుకోకుండా వేశ్యలుండే వీధిగుండా వెళ్లినాడు. ఆ వీధియందు 'ప్రౌఢవతి' అను ఒకవేశ్య చక్కగ అలంకరించుకొని వీధిగుమ్మంవద్ద నిలబడింది. ఆమెను చూచిన 'గురుభక్తాండారి' ఆకర్షితుడయినాడు. వెంటనే తన స్నేహితునివద్దకు వెళ్ళి, కొంత డబ్బిచ్చి ఆమెను ఎట్లయిన తనతో సుఖించుటకు ఒప్పించమనినాడు. ఆ మిత్రుడామె వద్దకు వెళ్ళి ఈ విషయం చెప్పగ ఆమె ఒప్పుకోలేదు. మరల తన మిత్రుని ఆమె వద్దకు పంపగ, రాయబారంతో పనిలేదని తిన్నగ ఆమె వద్దకేవచ్చి మాట్లాడమన్నది. అంతట అతడు ఆమె వద్దకు వెళ్ళి, ఆమె నిలువెత్తు బంగారమిస్తా నని నాడు. తనను సుఖపెట్టమనగ ఆమె అతని కెన్నియో మంచిమాటలు చెప్పి, నీవంటి భక్తులకిది తగదని కోపంతో కసరింది. వెళ్లిపొమ్మని గద్దించింది.

అంత భక్తాండారి, ఆపుకోలేక ఆమెను తాకపోయినాడు. కౌగిలించుకొనబోయినాడు. అంతట ప్రౌఢవతి మూర్ఖులు సన్మార్గులయిన వారి కథలెన్నో చెప్పింది. అయినను భక్తాండారి వినలేదు. ఆమెను కలుసుకొని ఎంతో పశ్చాత్తాపంచెంది వెళ్లిపోయినాడు.

## 15. బెలిదేవి వేమనారాధ్యుడు

తొలుత 'బెలిదేవి వేమనారాధ్యుడు' అను మహాశివభక్తుడుండినాడు. ఆ రాజ్యాన్ని పాలించిన రాజుయొక్క కొడుకు. కొత్తగ పెండ్లి చేసుకొని,

# 17. శివనాగుమయ్య

శివనాగుమయ్య శివభక్తాగ్రగణ్యుడు. ఇతని కీర్తి బసవేశ్వరుని చెవినపడింది. ఒకనాడు నాగుమయ్య బసవేశ్వరునివద్దకు వెళ్లినాడు. అంత బసవేశ్వరుడు అతనిని సాదరంగా ఆహ్వానించి తనపక్కనే కూచోబెట్టి భోజనం చేయుచుండెను. శివనాగుమయ్య నగరమునందలి ఆలయాలను చూస్తానని బసవేశ్వరునికి తెలియజేసినాడు. తక్కువ కులంవాడైన నాగుమయ్యను బసవేశ్వరుడు గౌరవించడం రాజుతో సహా ఎవరికి నచ్చలేదు. అంతట రాజు బసవేశ్వరుని పిలచి అటువంటివాని నాదరించుట మంచిదికాదన్నాడు. అంతేకాక రాజ్యంలో వర్షాలు కురవవు, పంటలు పండవు అనినాడు. కరువు రాజ్యంలో తాండవిస్తుందని నిష్ఠూరంగ పలికినాడు. అంతట బసవేశ్వరుడు కొన్ని ఉదాహరణలు చెప్పి రాజుమాటలను ఖండించినాడు.

కావున బిజ్జలమహారాజా! భక్తుడే పరమేశ్వరుడు, పరమేశ్వరుడే భక్తుడు అట్టి భక్తులలో కులం, మతం, వర్ణంవంటి భేదాలూహిస్తే శివద్రోహం. భక్తుల ప్రభావాలలాంటివి. భూమిమీదగల సకలవేదశాస్త్ర పురాణ ఇతిహాస నిధులైన వీరు ఒక్క శివభక్తునికి సాటిరారనినాడు. అంతటితో రాజును ప్రోత్సహించినవారందరూ తిరుగుముఖం పట్టినారు.

# 18. జగదేవుడు

కళ్యాణనగరంను పాలించిన బిజ్జలమహారాజు కొలువులో 'జగదేవుడు' అను దండనాధుడుండెను. అతడు శివభక్తుడు. ఒకనాడు జగదేవుడు తన ఇంటిలో శుభకార్యం చేయసాగినాడు. పరమేశ్వరుని పూజించుట మరియు అన్నసంతర్పణం చేయుటకు నిశ్చయించు కొనినాడు. అందులకు మహారాజును, మరియు భక్తుడైన బసవేశ్వరుని ఆహ్వానించినాడు. శుభకార్యం ముగిసిన మరుసటిదినమే భోజన కార్యక్రమం. వంటలు పూర్తయి భోజనం సిద్ధమయింది. భోజనం వేళయింది. అతిథులు ఇంకారాలేదు. భోజనంవేళ మీరింది. చాలవేళవరకు నిరీక్షించి ఆకలితో ఉన్న అందరికి భోజనాలు వడ్డించినాడు. అంతట ఈ విషయం బసవేశ్వరుడు తన

# 16. దసరయ్య

దసరయ్య అనువాడు పరమశివభక్తుడు. నిత్యం శివుని పూజించడానికి పుష్పాలను గ్రామంలో ఆయా చెట్లనుండి ఏరుకొనేవాడు. ఒకరోజు నిత్యంలాగే పుష్పాలను సేకరించి వెళ్ళిపోతూ ఉండినాడు. అంత గ్రామం పొలిమేరలలో కొంతమంది అతనిని అవహేళనచేస్తూ, తిట్టసాగినారు.

అపుడే ఆ గ్రామానికి భిక్షాటనకు వచ్చిన ఓ వ్యక్తిని పిలిచి 'దసరయ్య' అనే వ్యక్తి ఇటే వెళ్ళినాడు. నీవు ఆయనవద్దకు వెళ్ళి "శరణార్థి అని పలుకమని"నాడు. పిదప అతనిని బాగా తిట్టమ'ని అతనికి కొంత ధనమిచ్చినారు. 'అంతట ఆ బిచ్చగాడు అపుడే వెళ్తున్న దసరయ్య ననుసరించి' శరణార్థి అని, వెంటనే అతనిని తిట్టసాగినాడు. అయితే దసరయ్య 'ఆ జంగమ వేషధారి శివభక్తుడు అతడు పూజించదగినవాడు అని తలచి, అతని పాదాలపై పడినాడు. అదియే మంచి అవకాశమని తలచి తన నింతకు ముందు ప్రోత్సహించినవారి సలహానుసరించి తనకు మొక్కుతున్నవానిని కాళ్లతో తన్నసాగినాడు. అయినను దసరయ్య ఏమీ బాధపడక తన్నులు భరించసాగినాడు.

అట్లే చాలసేపు అతని కాలి తన్నులు తిన్న దసరయ్య తన మనస్సులో "ఈ జంగమయ్య చేతులు నన్నుకొట్టి, కాళ్ళు తన్ని తన్ని ఎంతనొప్పులు పుట్టినవోనని అతనికిగల మొండి చేతులను తన చేతులతో పట్టుకొని మెల్లమెల్లగ ఒత్తుతూ, పిసుకుతూ సాగదీయుచూ పంచర్య చేయసాగినాడు. అంత అతని మొండి చేతులు తిరిగి మొలకెత్తినవి. అతని మెడలోగల ఆభరణాలలో శివలింగం పుట్టింది. ఏదో నూతనశక్తి, తేజస్సు అతనిలో కలిగింది. అంతట అతడు సిగ్గుపడి దసరయ్య పాదాలపై పడి ఏడ్చుచుండెను. ఇదంతా గమనిస్తున్న చాటుగనున్న ఆ వ్యక్తులంతా దసరయ్యకాళ్లపై బడి క్షమించమని వేడుకొన్నారు. అంతట వారందరికి దసరయ్య శివదీక్షనిచ్చినాడు.

అతడు ఒకనాడు శివలింగార్చన గావించిన పిదప 'ఇందఱు భక్తులు నాయింట భుజించుచుపోవుచుండ, ఈ శివుడు నా ఎదుట నెన్నడును భుజింపడేల? ఈనాడు నేను స్వయముగ కబలళములనందించెదను గాక!' అని తలచి, నాడు భక్తులు ఆరగించిపోగా మిగిలిన పదార్థములను కలిపినాడు. ముద్దలుకట్టి ఒకపళ్ళెంలో ఉంచి "శివా! మహేశా! ఒక్కొక్క ముద్దను నేను నీ నోటికందిస్తాను. నీవు తినకున్నచో ఇదే నా కత్తి. దీనితో నఱకికొందును సుమా! "అనగా ఒకముద్దను శివుడు మాఱు మాటాడక భుజించినాడు."

చౌడయ్యకీర్తి లోకమున వ్యాపించింది. అతడు అప్పటినుండి 'సురియ (కత్తి) చౌడయ్య' అని పేరుకు తగ్గవాడయినాడు.

## 21. గొడగూబ

కర్నాటక దేశంలో 'శివదేవయ్య' అనే భక్తుడుండేవాడు. అతడు గొఱ్ఱెలను, ఆవులను కొనుట, అమ్ముట చేసేవాడు. అవి ఇచ్చే పాలు అమ్మి న్యాయంగ ధర్మవర్తనుడై ఉండేవాడు. అతడు ఈ లావాదేవీలలో అనగ వాటిని కొనుగోలు చేసిన న్యాయమైన ధరను చెప్పేవాడు. దానిపై ఎంతో కొంతలాభం ఇమ్మనేవాడు. ఆ లాభాన్ని శిశభక్తులను పూజించేందుకు మాత్రమే అడుగుతున్నాననేవాడు. మీకు తోచినంత ఈయమని అడిగేవాడు. అతనియొక్క ఖచ్చితమయిన ప్రవర్తనకు మెచ్చుకొని అందరు అతని వద్దే కొనుచుండేవారు.

అతనికి పంద్రేండ్ల 'గొడగూబ' అనే కుమార్తె ఉంది. ఒకనాడామెను పిలిచి నేను, మీ అమ్మ పొరుగూరు వెళ్ళుచున్నామనినాడు. పదిహేనురోజులు పోయాక తిరిగివస్తామనినారు. నేను ప్రతిరోజు శివునికి కుంచెడు గోవుపాలను సమర్పిస్తున్నాను. తర్వాత తక్కిన పనులన్నీ చేసుకుంటున్నాను. నీవును అదేవిధంగా చేయమని చెప్పి తాను కుటుంబంతో వెళ్ళిపోయినాడు.

దివ్యదృష్టితో గ్రహించినాడు. జగదేవునిపై మండిపడినాడు. అపుడు క్షమించమని జగదేవుడు అతని కాళ్ళపై పడినాడు. నాయీ అపరాధానికి ఇపుడే నాతలను నరుకుకుందునని కత్తిని పైకెత్తినాడు. బసవేశ్వరుడు, ఆత్మహత్య శివప్రీతికరంకాదు, వద్దని నివారించినాడు. ఇప్పుడే ఇంటికి వెళ్ళి మరల భోజనం సిద్ధం చేయండి, మేము వచ్చి భుజిస్తామన్నాడు. అంతట రాజు, బసవేశ్వరుడు జగదేవుని ఇంటికి వెళ్ళి భోజనం స్వీకరించి సంతృప్తులైనారు.

## 19. నాచిదేవయ్య

పూర్వం కన్నడదేశంలోని 'మారుడిగె' అను పట్టణంలో ఎక్కువమంది జైనులుండేవారు. వీళ్లమీద లెక్కించగల తక్కువమంది శైవులుండేవారు. జైనులు వారి సంఖ్యాబలంతో గర్వాంధులై, శైవులను లెక్కలేని చిత్రహింసలకు గురిచేస్తుండేవారు.

ఇట్లుండ 'నాచిదేవయ్య' అనే ఒక భక్తుని ప్రోత్సాహంతో, పంద్రెండు గురు భక్తులు ఆ ఊరిలోని జైనులను స్త్రీ వృద్ధ బాల సహితంగా చంపనెంచి, ముందు తమ తలలను తామే నటికి కొన్నారు. వాటిని ఎడమచేతులలో ధరించి, కుడి చేతులలో బారెడు కత్తులను ధరించినారు. వస్తున్న, ఎదురైన జైనులను చంపసాగినారు. వారి వికృత భయంకరాకారములను చూచిన మాత్రాన జైనులు ఊరువిడచిపారిపోయినారు. దొరికినవారెల్ల వారి కత్తులకు బలైనారు. అట్లు ఒక్క రాత్రిలో నాచిదేవయ్యయు అతని సహచరులు తమభక్తి ప్రభావాన్ని ప్రదర్శించినారు. మరల తమ తమ తలలను మొండేలకు అతికించుకొన్నారు. మరునాటినుండి ఇతర గ్రామముల శైవులను ఆ ఊరికి రప్పించి వారితో కూడి సుఖముగనుండినారు.

## 20. సురియ చౌడయ్య (కత్తి చౌడయ్య)

సురియ చౌడయ్య అనుభక్తుడు భాగవతులకు సంతర్పణాలు చేయుటలో చాల కీర్తిని గడించినాడు.

ఉన్నతకులం, తక్కువకులం వారని ప్రజానీకంలో ఎల్లప్పుడు కొట్లాటలు, హత్యలుకూడ జరుగుతుండేవి.

మహారాజుకు శైవమతంపై విద్వేషం, మరోమతంపై అభిమానం చూపేవాడు. ఇంకొకసారి శైవమతంపై అభిమానం మరోమతంపై విద్వేషం చూపెడివాడు. ఈ విధంగా తను అస్థిరత, చంచల స్వభావం కలవాడు. మల్లయ్య సోదరులపై మరో మతంవారు వచ్చి లేనిపోని కట్టుకథలు చెప్పి, మహారాజుకు వారిపై మహాకోపం తెప్పించేవారు.

అంత మహారాజు వారిరువురిని రప్పించి, వారికాళ్లు నరికి కన్నులు పెరికివేశాడు. బసవేశ్వరునికిది తెలిసి వారికి వెంటనే వైద్యం చేయించాడు. అంతట బసవేశ్వరుని ప్రియశిష్యుడు జగదేవుడు మహాకోపంతో పోయి బిజ్జలమహారాజును సకుటుంబంగ చంపివేశాడు.

పిమ్మట బసవేశ్వరుడు తాను భూలోకంలో పుట్టినాను. ఇక తన పనిపూర్తయినదని అవతారం చాలింప నిశ్చయించుకొనినాడు. ఒక పుణ్యదినాన శిష్యులకు తనభౌతిక శరీరం అప్పగించినాడు. అంత నందికేశ్వరునిలో లీనమయినాడు.

## 23. చేటల వేమయ్య

ఒకానొకప్పుడు 'చేటల వేమయ్య' అనే మహాశివభక్తుడుండేవాడు. అతడు మేదరి. అతడు ఊరూరు తిరుగుతూ, వెదురుతో చేసిన చేటలు అమ్ముకుంటూ జీవించేవాడు. ఆ వచ్చిన ధనంతో కొంత శివభక్తులకు అన్నదానం చేస్తూ, వస్త్రములను కూడ వారికిచ్చేవాడు. ఇట్లుండగ అతని కీర్తిని వినిన ఒకరసిద్ధుడు 'ఆయనను కలిసి 'రసఘుటిక'నిచ్చి దీనివల్ల మరింత మేలు కల్గుతుందని చెప్పి వెళ్లిపోయినాడు. వేమయ్య దాని గురించి ఏమీ పట్టించుకోలేదు. ఇదంతా గమనిస్తున్న పొరుగింటి మరోమేదరి, వేమయ్య ఇంటిలో లేని సమయాన రసఘుటికను దొంగిలించి, మరో ఊరికిపోయినాడు. దాని ప్రభావంచే అష్టైశ్వర్యాలను పొందినాడు.

గొడగూబ చాల అమాయకురాలు. చిన్ననాటినుండి శివభక్తురాలు. తండ్రి ఆజ్ఞ ప్రకారం కుంచెడుపాలను శివాలయానికి తీసుకువచ్చి శివుని కర్పించింది. నైవేద్యం స్వీకరించుమని శివుని ప్రార్థించింది. కాని పాలగిన్నెలో పాలు అట్లే ఉండసాగినవి. నీవు పాలను త్రాగకపోయినట్లయిన, ఊరినుండి తిరిగివచ్చిన నా తండ్రి నన్ను తిట్టును, కొట్టును అన్నది. లింగంపై తలకొట్టుకొని చనిపోవుటమేలనుకొంది. అట్లే తలంచి, లింగంపై తన తలనుకొట్టుకొన నారంభించింది. పరమశివుడామె ననుగ్రహించి అన్ని పాలను తాగి, ఖాళీగిన్నెను ఆమె ముందుంచినాడు.

ఊరినుండి తిరిగివచ్చిన గొడగూబ తల్లితండ్రులు, "ఆమెచేతిలోఖాళీ గిన్నెను చూచి నిజంగ శివలింగానికి పెట్టుచున్నావా? లేక పాలను ఎవరికైనా అమ్మి ఖాళీగిన్నెను తీసుకువస్తున్నావా?" అని ప్రశ్నించగ శివలింగం నిత్యం పాలను త్రాగుతుందని, కావలిస్తే మీరు కూడ వచ్చి చూడమంది. ఆమె పాలగిన్నెను ఎప్పటివలె శివలింగం ముందుంచి తాగమనింది. కాని అలా జరగలేదు. ఇదంతా తల్లితండ్రులు చాటునుంచి గమనిస్తున్నారు. ఎంతకు పాలు తాగకపోవుటచే, ఇక చనిపోవుటే మేలని, శివలింగంపై తన తలను కొట్టుకొనసాగింది. అంతట శివలింగం రెండుగ చీలింది, ఆమె శివైక్యమునొందింది. 'ఈ పరమభక్తురాలు లింగైక్యము' నొందినది అను మాటలు ప్రతిధ్వనించినవి. అంతట శివదేవయ్య మిక్కిలి సంతోషించి కుమార్తె పేరిట ఏటా గొప్ప జాతర జరిపించసాగినాడు.

## 22. మల్లయ్య మధువయ్యలు

ఒకప్పుడు కళ్యాణనగరంలో 'మల్లయ్య మధువయ్యలు' అనే శివభక్తులుండేవారు. వీరు ప్రసిద్ధ వీరశైవుడయిన బసవేశ్వరునికి స్నేహితులు. వీరు తక్కువ కులస్థులు. ఊరికి దూరంగా ఉంచాలని నగరంలోని మిగతావారు మహారాజును కోరారు. మహారాజు అస్థిరచిత్తుడు, సరైన నిర్ణయం తీసుకోలేకపోయాడు. అతడు చదువుకున్న మూర్ఖుడు. నగరంలో

చుండినది. నిజంగ తల్లిప్రేమ, ఆదరణ ఎలా ఉంటుందో పరమేశ్వరుడు చవిచూచినాడు. అంత ఒకనాడు ఆమెను పరీక్షింపదలచినాడు.

అతడు శివుడు ఒకనాడు నిజంగానే పసిబాలుడుగమారినాడు. మహాదేవమ్మ ఎంతగా ఆశ్చర్యపడి మరింత శ్రద్ధగ పెంచుచుండినది. ఒకనాడు ఊయలలో పసిబిడ్డలేవలేదు. నిత్యం ఆ వేళకు మేల్కొనే బిడ్డ, లేవపోయెసరికి ఆమె ఎంతయో దుఃఖించింది. ఆమె బిడ్డను పైకి లేవనెత్తగ, బిడ్డత్రుళ్లిపడి నేలపైపడి కళ్ళుతేలవేసినాడు. "ఇక బిడ్డను రక్షించ ఏ వైద్యుని పిలుతును, అయ్యో బిడ్డ చనిపోవునేమో, ఇకనాకు దిక్కెవ్వరు అని ఏడ్చుచూ" తన చీరతో ఉరివేసుకొనబోయినది. అంతట పరమశివుడు ప్రత్యక్షమయి "నీవు నాతో కైలాసానికి వచ్చెదవా? లేక సమస్తభోగాలు కలిగిన ఇహలోక జీవితం కావలెనా?" అనెను. ఏది కోరుకున్న అది ఇచ్చెదననినాడు. కాని ఆమె అదేమి పట్టించుకొనక పసిబిడ్డకు ప్రాణంవచ్చిందని, ఏ రోగం లేకుండ ఆరోగ్యంగ తనకళ్ళెదుట ఉండుటే ఆమె కోరుకొన్నది.

పరమేశ్వరుడు అందుకంగీకరించి, అట్లే నీవు కొన్నాళ్లు ఈ బిడ్డనుపెంచి తదుపరి కైలాసానికి వచ్చి నన్ను సేవింతువనో పల్కి అదృశ్యుడాయెను.

## 25. మాణిక్యవల్లి - ఆమె కుమార్తెలు

మధురానగరంలో 'మాణిక్యవల్లి' అను ఒక వేశ్య ఉండేది. ఆమె లలిత కళలలో మహాప్రవీణురాలు. లక్షలకొలది ధనం సంపాదించి, పేరుగడించింది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు. భవిష్యత్తులో వారుకూడ తన వలె అన్ని కళలందు ప్రవీణులగునని ఆశించింది. అంతేకాక ఏ రాజకుమారులు, మంత్రికుమారులనో పెండ్లాడవలెనని వారిపై ఎంతో ఆశలు పెట్టుకొన్నది. గారాబంగ వారిని పెంచసాగింది.

ఆమె ఆశలకు విరుద్ధంగ, వారు ఎటువంటి కళలలోను నేర్పరితనం సంపాదించలేదు. కాని, చిన్నప్పటినుండి పరమశివభక్తులయిరి. వారి

ఇంతలో 'రససిద్ధుడు' తన ఊరునుండి వచ్చి' 'రసఘుటిక' నీయమన్నాడు. అది తనవద్దలేదని, ఎవరో పట్టుకెళ్ళి ఉంటారన్నాడు. దానికన్న మహిమగల ఒక శివలింగం ఇచ్చినాడు. సిద్ధుడా శివలింగాన్ని పరీక్షించి ఇది తన 'ఘుటిక'కన్న వేయిరెట్లు మహిమకలదని సంతోషించి వేమయ్యకు శిష్యుడుగమారినాడు. అంతట ఒకరోజు పొరుగు గ్రామమంనుంచి ఒక జంగమయ్య వచ్చి, తాను ప్రతి సంవత్సరం పన్నెండువేల జంగాలకు అన్నదానం చేస్తున్నాననినాడు. ఈ సంవత్సరంకూడ చేయవలెనని, అందుకు ధనం సహాయం చేయవలసిందిగ కోరినాడు. అంతట వేమయ్య ఆ జంగమయ్య తెచ్చిన పదిసంచులలో తనచేత మట్టిని మంత్రించగా ఆ సంచులనిండా బంగారు నాణేలు నిండినవి. అది చూసి శిష్యుడుగ మారిన సిద్ధుడు, ఈతని ముందు 'రసఘుటిక' ఏమాత్రం అని ఆశ్చర్యపోయినాడు.

## 24. బిజ్జమహాదేవమ్మ

బిజ్జమహాదేవమ్మ పెద్దముత్తయిదువు. అమాయకురాలయిన మహాశివభక్తురాలు. ఆమె అందరిని ఆదరించేది. కన్న తల్లివంటిదని గ్రామస్థులందరు ఆమెను ఎంతో గౌరవించేవారు. ఆమె చదువు లేకపోయినను పండితులవద్దకు వెళ్ళి శివకథలు, శివలీలలు ఎన్నో తెలుసుకునేది. శివునికి తల్లితండ్రులు ఎవరులేరని, అతను స్వయంగా పుట్టినాడని అందరూ చెప్పగ విన్నది. శివునికి తల్లి లేదని ఎంతయో విచారించింది.

అంత ఆమె ఇంటిలోగల ఒక నల్లని గుండ్రటిరాతిని శివునిగ భావించింది. పసివానిగ ఆ రాతిని ఊయలలో పెట్టి ఊపుచుండినది. తను గొడ్రాలయినను, తనస్తనములనుంచి వచ్చుచున్నపాలను ఇచ్చుచుండినది. నిత్యం స్నానపానాదులు కావించి ఆ గుండ్రటిరాతిని పసిబాలునిగ భావించినది. ఊయ్యాలలో ఊపుతూ జోలపాటలు పాడుతూ బాలశివునివల పెంచసాగినది. సర్వం ఆ శిశువుకు తానే తల్లిగ భావించి ప్రవర్తించు

మాణిక్యవాచకుడు కొంతమంది అనుచరులతో బయలుదేరినాడు. మార్గమధ్యంలో ఒక గ్రామంలో విశ్రాంతి తీసుకొనినాడు. అక్కడ ఓ మఱ్ఱిచెట్టు కింద ఒక యోగి చెప్పుతున్న శివతత్త్వబోధకు ఆకర్షితుడయినాడు. నలుగురితోబాటు తానును ఆ బోధను వినుచుండినాడు. చివరకు ఆయోగికి శిష్యునిగ మారినాడు. గుర్రాలను కొనమని తనకిచ్చిన ధనమును అచట బీదలందరికి పంచిపెట్టినాడు. ఆ గ్రామంలో గురువుగారికొక శివాలయమును కట్టించినాడు. ఈ విధంగ ఒక నెల గడచిపోయింది. తనతో వచ్చిన ఉద్యోగులు ఒకరోజున గుఱ్ఱాలను కొనలేదు సరికదా, ఆ ధనాన్ని దానధర్మాలు చేసితివి అని నిలదీయగ 'మిత్రులారా! గుర్రాలు రెండు మాసాలలో వచ్చునన్నాడు. మీరు వెళ్లి రాజుకు ఈ వార్త తెలుపుడన్నాడు. ఈ విషయం రాజుకుపోయి చెప్పగ, రాజు సైనికులను పంపి మాణిక్యవాచకుని బంధించి చెఱసాలలో వేసినాడు.

మాణిక్యవాచకుడు చెఱసాలలో నిత్యం శివుని ప్రార్థించేవాడు. నీలకంఠుడు అతనికి కలలో కనిపించి, రెండు నెలలో గుర్రాలు వచ్చునని చెప్పి అదృశ్యమయినాడు. రెండు నెలల గడువు సమీపిస్తున్నకొద్దీ, ఓ శుభముహూర్తాన గుర్రాలను కొందరు రౌతులు తోలుకొని వచ్చి మాణిక్య వాచకుడు పంపినట్లుగ చెప్పిరి. రాజు ఆశ్చర్యానికి లోనయినాడు. రాజు అతనిని తిరిగి మంత్రి పదవి చేపట్టమన్నాడు. కాని అందులకాతడు తిరస్కరించినాడు. ఆయా క్షేత్రాలను సందర్శిస్తూ చివరకు చిదంబరం చేరినాడు. అచట నటరాజస్వామిని పూజించి కొన్నాళ్లకు శివైక్యం పొందినాడు.

## 27. శేక్కిళారు

ప్రముఖ తమిళగ్రంథం 'పెరియపురాణం' రచించిన మహాకవి 'శేక్కిళారు' ఈ గ్రంథంలో అనేక తమిళ శివభక్తుల కథలున్నాయి. అందువల్ల ఈ గ్రంథమే ఆధారం. ఆ కాలంలో చోళరాజ్యం, 'అనపాయచోళుడు'

మనస్సు, శివుని ఆరాధనమందే లగ్నంచేసిరి. తల్లి చెప్పినమాటలు అసలు పట్టించుకొనక, వేశ్యావృత్తి అంటేనే అసహ్యించుకొనసాగినారు. తల్లి, తను చెప్పినట్లు వారు వినుటలేదని తాను చెప్పినట్లుగ వినమని హింసింపసాగినది. శారీరకంగ కూడ వారిని కొట్టసాగింది. ఇక ఆ హింసను భరించలేక, తల్లియింట్లోలేని సమయాన ఒకరోజు 'శ్రీకాళహస్తీశ్వరాలయం' చేరుకొన్నారు.

ఇంటినుండి బయలుదేరేటపుడు యింటిలో గల ధనం, బంగారపు వస్తువులు బట్టలు పుచ్చుకొని బయలుదేరారు. ఇది ఇద్దరు దొంగలు కనిపెట్టి, శ్రీకాళహస్తికి మాతోరండని వారితో బయలుదేరారు. వారిరువురు ఇంటినుండి బయలుదేరారే కాని సరిగ దారి తెలియకపోవుటచే, వారిరువురు దొంగలని తెలియకపోవుటచే యాత్రికులు కాబోలు అని వారితో ప్రయాణమయ్యారు. కాని దొంగలు ఎప్పటికప్పుడు వారివద్దనున్నవి దోచుకోవడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఎవరో ఒకరు ఆ సమయంలో అడ్డుకోవడానికి వచ్చారా? అన్నట్టు మధ్యలో వస్తున్నారు. ఇదంతా పరమేశ్వరలీల అని వారు తలచారు. చివరకు ఒక శివభక్తుల సమూహం వచ్చేసరికి దొంగలు చల్లగ జారుకున్నారు. అంతటవారు శ్రీకాళహస్తి చేరుకొని! స్వర్ణముఖినదిలో స్నానంచేసి శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం చేసుకున్నారు. ఉమామహేశ్వరులు కరుణించి ప్రత్యక్షమైనారు. అంతట వారికి శరీరంతోనే కైలాసం చేర్చారు.

## 26. మాణిక్య వాచకుడు

ఒకప్పుడు పాండ్యరాజు, మాణిక్యవాచకుని ప్రతిభను గుర్తించి తన మంత్రిగ చేసుకొనినాడు. ఇతడు మంత్రిగ అటు రాజుకు, ఇటుప్రజలకు మిక్కిలి అనుకూలమైన మనిషిగా కీర్తిగడించినాడు. ఒకరోజు పాండ్యరాజు, ఇతనికి అపారమైన ధనమునిచ్చినాడు. పాండ్యదేశ రేవులకు అప్పుడే వచ్చిన 'అరబ్బులు' వద్ద గుర్రాలు కొనమని ఆజ్ఞాపించినాడు.

భక్తులతో కలసి 'చిదంబరక్షేత్రం' వెళ్లినాడు. అచట నటరాజస్వామిని తదేకంగా చూస్తూ అట్లే ఉండిపోయినాడు. అంతేకాక ఏడుస్తుండినాడు. మిగతభక్తులు ఎవరిదారిని వారు వెళ్ళిపోయినా, అతడట్లే ఉండిపోవుట చూచి పూజారికూడ గుడివదలి వెళ్ళమన్నాడు.

ఆ అమాయక భక్తుడు 'నటరాజస్వామి విగ్రహం ఒక కాలుపైకెత్తి, మరోకాలు భూమిపై ఉండుట చూచి, స్వామికి ఏదో రోగం సంభవించిందని, పార్వతీదేవికూడ లేదని ఏడుస్తుండినాడు. ఇది గమనించిన పూజారి నవ్వుకుంటూ, ఆ అమాయకుడిని మోసం చేయతలచినాడు. అంత పూజారికూడ దుఃఖం నటిస్తూ, చికిత్స తెలిసినను బాగుచేయించ స్తోమతలేనివాడినని అనెను. అంతట సమత్తాండి, అయ్యా! స్వామి చికిత్స నిమిత్తం ఎంత ధనంకావలెనని అడుగగా, నాల్గువేల బంగారు నాణేలు కావలెనన్నాడు.

అంత సమత్తాండి తన ఊరికిపోయి తన ఇల్లు, భూమి, భార్యనగలు అమ్మినాడు. పూజారి చెప్పినంత ధనం, చిదంబరానికి వెళ్ళి పూజారికిచ్చినాడు. ఆరోగ్యం నయం చేసేందుకు చికిత్సను ప్రారంభించమన్నాడు. అంతట ఆ పూజారి ఆ ధనాన్ని తనయింటిలో దాచుకొన్నాడు. ఏవోగచ్చాకు, పుచ్చాకులను తెచ్చి రసంపిండి, అవిసీసాలలోనింపి సమత్తాండికిచ్చినాడు. ఈ మందును రాత్రి వేళల స్వామిశరీరాన్ని మర్దించిన ఆయన రోగం పోతుందని చెప్పెను. అంతట సమత్తాండి కొన్ని నెలలు చేసిన ఏమి గుణం కన్పించలేదు.

ఎవరో 'మొమ్మాయి' అను మందు వాడినచో ఎట్టి వాతరోగం అయినా మటుమాయమగునని చెప్పినాడు. ఒక పెద్ద ఇనుపతొట్టె, నూనె, కట్టెలను సిద్ధంచేసి నూనెను మరిగించినాడు. తనకాళ్ళు చేతులు తానే కట్టుకొని 'శివశివ' అంటూ ఆ నూనె తొట్టలో పడేందుకు సిద్ధమయినాడు. శివుడు ప్రత్యక్షమై అతని కట్లు విప్పి, నీ నిష్కల్మషభక్తికి మెచ్చితిని. అది నాకు

పాలించుచుండినాడు. అతని మంత్రి ముసలివాడైపోగా, ప్రతిభాశాలియైన 'శేక్కిళారు'కు మహారాజు ఆ మంత్రి పదవినిచ్చినాడు. ఆ రోజులలో శైవమతంకన్న జైనమతం ఎక్కువ ఆదరణగా ఉండేది. మహారాజు జైనమత గ్రంథాలను చదువుట గమనించిన శివభక్తుడైన శేక్కిళారు; మన పూర్వికులు వైదికశైవమతం గొప్పదని నిర్ణయించారు. కావున శైవమత గ్రంథాలను చదవమనినాడు. అంతట మహారాజు, శేక్కిళారును నంబియారు రచించిన 'తిరువందాది' అను కృతిని సులభశైలిలో వ్రాయమని కోరినాడు.

శేక్కిళారు, అంగీకరించి గ్రంథరచనను 'చిదంబరం' నటరాజస్వామి పాదాలవద్ద ప్రారంభించేందుకు నిర్ణయించినాడు. కాని ఏ విధంగా ప్రారంభించాలో తెలియక నటరాజ శ్రీపాదాలపై తలనుంచి అట్లే ధ్యానించుచుండినాడు. అంతట స్వామికరుణించి, గ్రంథ ప్రారంభముననుండదగు ఒక పదం వినిపించినారు. అంతట ఆ పదంతో గ్రంథం ఆరంభించినాడు.

పురాణరచన రెండు, మూడు రోజులలో పూర్తవుతుంది. అనగ 'శేక్కిళారు' సమాచారాన్ని మహారాజునకు కబురుపంపినాడు. అంతట మహారాజు చిదంబరానికి వెళ్ళి శేక్కిళారును ఊరేగింపుగా మహారాజు భవనంలోగల పండితులుండే 'కనకసభ'కు తీసుకువచ్చినాడు. శేక్కిళారు అశువుగ తొలుత నటరాజును పూజించి, పిదప తన కావ్యాన్ని పాడినాడు. వేలకొలది ప్రజలు సభలో చేరారు. అట్లు ఆ విధంగ ఒక సంవత్సరంపాటు ఈ కావ్యపఠనం ఆస్వాదించారు. అంతట పేరియపురాణ రచయిత 'శేక్కిళారు', మహారాజు అనపాయచోళులు ధన్యులైనారు.

## 28. నాట్యసమత్తాండి

ద్రావిడదేశంలో కంచిక్షేత్రం సమీపంలోగల ఒక పల్లెలో 'నాట్య సమత్తాండి' అను ఒక అమాయక శివభక్తుడుండినాడు. అతడు కొందరు

సంతృప్తి అన్నది. తర్వాత ఇష్టం వచ్చినట్లు చేయమని శివునికోరింది. భోజనానంతరం, పరమశివుడు ఆమెతో నీవు చాలకాలం భూలోక నివాసం చేశాక, అనంతరం కైలాసప్రాప్తిని పొందుదువని అనుగ్రహించాడు.

## 30. దీపకదళియారు

'దీపకదళియారు' చదువు సంధ్యలెరుగని గొప్ప శివభక్తుడు. తాతలు తండ్రులు సంపాదించిన ఆస్తులుండినవి. అతడు నిశ్చింతగా శివారాధనతో కాలం వెళ్ళబుచ్చుచుండినాడు. అతడొకనాడు శివరాత్రి జాతరకు దూరంగనున్న శివాలయానికి అరణ్యమార్గంలో వెళ్లుచుండినాడు. అక్కడొక పాడుపడిన శివాలయం చూచినాడు. అందుకు అతడు ఎంతయో విచారించి ఆ దేవాలయాన్ని బాగుచేయ తలచినాడు. తన ఆస్తిపాస్తులనమ్మి ఇంకా కొంతధనం విరాళంగా సేకరించి పోగుచేసినాడు.

ఒక శుభముహూర్తంలో కొంతమంది పనివాండ్రను కలిసినాడు. వారిని తనతోపాటు ఆ పాడుపడిన ఆలయానికి తీసుకువెళ్లినాడు. దాని చుట్టూగల అరణ్యం కొట్టించి మొదట మంచి ఇళ్లను ఏర్పరచినాడు. నూతులు, చెరువులు తవ్వించినాడు. అద్భుతమయిన శిల్పాలను చెక్కించి ఆలయాన్ని బాగుచేసినాడు. తాను ధర్మకర్తగా, ఆలయ సేవకులను, అర్చకులను ఏర్పరచినాడు. స్వామికి వైభవంగా అన్ని ఉత్సవాలను నిర్వహిస్తూ పరమానందం పొందసాగినాడు.

కాని కొంతకాలమునకు ఆ ఆలయానికి భక్తజనులు రావడం తగ్గిపోయింది. రాబడి తగ్గిపోయింది. అచటగల వ్యాపారులు దుకాణా లెత్తివైచి తమ ఊరికిపోయినారు. పరమేశ్వరకటాక్షం ఏమోగాని సేవకులకు, అర్చకులకు జీతాలీయలేని పరిస్థితి ఏర్పడింది. వారుకూడ దేవాలయం విడిచి వెళ్లిపోయినారు. ఇక దీపకదళియారే అన్ని పనులు చేసుకొనుచుండినాడు. మరల పూర్వస్థితి అనగా ఆలయం చుట్టూ ఆరణ్యం

రోగంకాదు. అది ఒక నాట్యంలో కాలియొక్క స్థితి అంతేగాని అదిశాశ్వతం కాదు. సరే నాతోపాటు కైలాసానికి వచ్చి ప్రథములతో కలిసి నన్ను సేవింపుమని పరమేశ్వరుడు తనతో కైలాసానికి తీసుకుపోయినాడు.

## 29. నిమ్మవ్వ

ఒకపల్లెలో 'నిమ్మవ్వ' అనే చదువులేని మధ్యవయస్కురాలుండేది. ఆమె మహాశివభక్తురాలు. తన మనస్సు ఎన్నడు శివునియందే లగ్నంకావించి జీవనం సాగించేది. ఆమెకు పండ్రెండేండ్ల కుమారుడున్నాడు. ఇతడు ఆ గ్రామంలోగల శివభక్తుల ఆవులను మేపుచుండేవాడు. ఒకనాడు ఉదయముననే, బాగా పొద్దుపోయాక ఇద్దరు జంగాలు నిమ్మవ్వ ఇంటికి భిక్షకై వచ్చిరి. ఆమెవారిని సాదరంగా ఆహ్వానించి, వంట పూర్తిచేసింది. అతిథుల స్నానానికై నీటికోసం ఊరుచివర బావికి బయలుదేరింది.

ఆ సమయంలో ఆమె కుమారుడు ఇంటికి వచ్చి అమ్మను పిల్చినాడు. ఆమె రాకపోగా తాను వంటగదిలోగల కమ్మటి వంటలను చూచినాడు. నిల్చొని అచటే రెండు వంటకాలను తీసి తినుచుండినాడు. ఇంతలో అవ్వ వచ్చి కుమారునిపై పట్టరానికోపం వహించింది. పొయ్యిలో మండుతున్న వంటకట్టెలను తీసింది. వాటితో అతనిని బాగకొట్టింది. ఆ వంటలు ఎంగిలిపడినవి. రెండవసారి వంటకములన్నీ వండాలి. అందుకు నీరు తెచ్చేందుకు మరల బావికివెళ్లింది. జంగాలిద్దరు నిద్రిస్తున్నట్లు నటించుచుండినారు. నిమ్మవ్వ చేసిన ప్రతిపనిని కనిపెట్టుచునే ఉండినారు. అంతలో అవ్వవచ్చి, ఆలస్యమైందని భోజనం వడ్డించింది.

అంతట అతిథులు, ఆ కుర్రవానిని కూడ రమ్మనమని అవ్వతో అన్నారు. కాని అవ్వ అందులకు అంగీకరించలేదు. ఇప్పటికే ఆలస్యమైంది భోజనం చేయమనింది. అంత జంగమవేషంలో ఉన్న శివుడు నిజరూపంలో ప్రత్యక్షమయినాడు. ఆమె భక్తికి మెచ్చితినని, ఏదైన వరం కోరుకొమ్మనినాడు. అంత నిమ్మవ్వ తనయింటికి బిక్షకై వచ్చిన నీవు భోజనంచేస్తే, అదే తనకు

బయలుదేరినాడు. రాజును పరీక్షింపదలచి శ్రీశైల మల్లికార్జునస్వామి తన విశ్వరూపం ప్రదర్శించినాడు. అంతట ఆ రూపానికి మొదలు ఎక్కడో, చివర ఎక్కడో తెలిసికొనలేక తికమకపడినాడు. ఈ ప్రయత్నంలో సుమారు పదకొండు సంవత్సరములు దొర్లి పోయినవి. ఇది శ్రీశైలదేవుడు తనను పరీక్షింపదలచి ఈ విధంగ చేసినాడని అతనికి జ్ఞానోదయం అయింది. అపుడు మాదిరాజు అనేక విధాల పరమేశ్వరుని ప్రార్థించినాడు. పరమేశ్వరుడు ప్రత్యక్షమయినాడు. “నాయనా! నీ భక్తికి మెచ్చితిని. నీవింకా కొంతకాలం భూమిపై ఉండమన్నాడు. శివమతప్రచారం చేస్తున్న బిజ్జలమహారాజు, బసవేశ్వరుని అనుసరింపమన్నాడు. మాదిరాజు అట్లే వారిరువురిని కల్పుకొన్నాడు. బసవేశ్వరుడు, మాదిరాజు ఇరువురు కలసి పెక్కువ సంవత్సరాలు శైవమతం బోధించినారు. అనేకులను శిష్యులుగ చేసుకొనినారు. పరమేశ్వరుని ఆజ్ఞననుసరించి ఏబది ఏండ్లు గడపినారు. పిదప మాదిరాజు యోగమార్గమున శ్రీగిరి మల్లికార్జునుని ప్రార్థించి శివసాన్నిధ్యం పొందినాడు. ఈ చరిత్ర పరమపవిత్రం, సమస్త శ్రేయోదాయకం.

## 32. మడివేలు మాచయ్య

కర్నాటకదేశంలో ఒక పల్లెలో బసవ మంత్రి కాలంలోనే ‘మాచయ్య’ అను ఒక మహాశివభక్తుడుండినాడు. అతడు కులానికి చాకలి అయినా అందరికి ఉపకారిగా మంచి పేరుపొందినాడు. వారి కులానికి నాయకుడయినాడు. పొరుగునకల ‘కళ్యాణపురం’ లోగల బసవేశ్వరుడు అతని మహిమను గూర్చి విని ఆ నగరానికేగి బసవేశ్వరుని దర్శించినాడు. బసవేశ్వరుడు మాచయ్య కోర్కె ననుసరించి అతనిని తన నగరమందే ఉంచినాడు. తన కులవృత్తిని కొనసాగించుకొమ్మనినాడు. ప్రతి దినం నగరంలోగల శివభక్తుల బట్టలను మూటలుగ కట్టుకొని, భుజంపై మోసుకొని నదికి పోయేవాడు. బట్టలను తెల్లగ ఉదికి కుడిచేతితో గండ్రగొడ్డలిని పట్టి,

మొలచింది. అయిననూ శివలింగం ఎదుట ఒక అఖండ జ్యోతిని వెలిగించినాడు. దానితోనే అతడు తృప్తి నొందసాగినాడు.

కొన్ని దినాలకు దీపాలు పెట్టుటకు కావలసిన నూనెదొరకలేదు. అప్పుడు చుట్టు ప్రక్కల గ్రామాలకు వెళ్ళేవాడు. నూనె తెచ్చి దీపారాధన చేసేవాడు. మరి కొన్నాళ్లకు అదికూడ కష్టమయింది. ఎండుకట్టెలను వెలిగించి కొన్నాళ్లు గడిపినాడు. మరికొన్నాళ్లకు అవి కూడ లభించని పరిస్థితి వచ్చింది.

“ఓ పరమేశ్వరా! నీ సేవలో శరీరం బూడిదైపోయినా పర్వాలేదు. నా శరీరం అఖండజ్యోతిగ నీముందు వెలిగిస్తాను. అది చాలునని మండుచున్న చివరికట్టెతో తన శరీరాన్ని కాల్చుకోసాగినాడు. స్పృహకోల్పోయి కాలుతూ అట్లే తిరగసాగినాడు. అంతట పరమేశ్వరుడు ప్రత్యక్షమయి, మంటల నార్పి యథార్థ స్థితికి తీసుకువచ్చినాడు. “నీవీ అడవిలో ఎంతకాలముంటావు, నీవు అత్యంత ప్రీతితో కట్టిన ఈ ఆలయంతో సహా కైలాసానికి పోవుదము రమ్మని” కైలాసానికి తీసుకుపోయినాడు.

## 31. సకలేశ్వరమాదిరాజు

పూర్వము ‘నంబె’ అను మహానగరాన్ని రాజధానిగ చేసుకొని ‘సకలేశ్వరమాదిరాజు’ అను మండలాధీశుడు జనరంజకంగా పాలించుచుండినాడు. ప్రతిదినం నటరాజస్వామిని కొలుచుచుండేవాడు. తానే స్వయంగ రచించిన కీర్తనలను తంబూర మీటి శంకర ప్రీతికరమైన పాటలు పాడుచుండేవాడు. భక్తుల నాదరించి వారికి భోజనం పెట్టి సంతృప్తులను చేసేవాడు. ఇట్లుండ ఒకనాడు ‘శివభక్తమాహాత్మ్యము’ గూర్చి చర్చ జరుగుచుండినది. చర్చలో మల్లికార్జునదేవుని పూర్వవృత్తాంతం గురించి ప్రస్తావన వచ్చుచుండినది.

చర్చలో శ్రీగిరి మల్లికార్జునదేవుని పూర్వ వృత్తాంతం, మాహాత్మ్యం వివరించబడింది, అంత అతడెంతో సంతోషించి శ్రీశైలాన్ని సందర్శింప

దేవరదాసయ్య అను మరోభక్తుడు ఆయనను స్వయంగా పరీక్షింపదలచినాడు. తన వేయిమంది శిష్యులతో శంకరదాసయ్య ఇంటికి వచ్చినాడు. శంకరదాసయ్య వారిని ఆహ్వానించి అయిదు శేర్లు ధాన్యం కొనినాడు. దంచి అన్నం వండి వారందరికి వడ్డించినాడు. అంతవారిని సంతృప్తులను గావించినాడు. పిమ్మట దేవరదాసయ్య అతని భక్తి ప్రభావాన్ని కనులార చూచినాడు. అసూయనొంది అతనిని అవమానింపతలచినాడు.

అంతట శంకరదాసయ్య ఇంట కోడెదూడ తినేందుకు ఈ 'తట్టెడు తవుడు' ఇచ్చి పట్టుకొని వెళ్లి యిచ్చి వేయుమ'ని దేవరదాసయ్య తన దాసితో పంపినాడు. ఆమె అట్లే వెళ్ళి ఇవ్వగా, తట్టలో చేయిపెట్టగా గంపెడు తవుడు అతని గుప్పిట్లోకి వచ్చింది. "అయ్యో, పాపం ! దేవరదాసయ్యగారికి ఒక గంపెడే ఉన్నదా! అది నాకే పంపివేసెనే! ఇంక ఆయన దగ్గర ఏమీ లేదు" అనింది. దాసి తిరిగివచ్చి జరిగినదంత దేవరదాసయ్యకు చెప్పినాడు. ఆమె చేసినపనికి కొంత ధనం ఈయదలచి, సంచిలో చేయిపెట్టగా అందులో అందులో చిల్లిగవ్వకూడాలేక ఖాళీగ ఉండినది. ఇంతకు మునుపున్న ధనమంతా మాయమయింది. అచటికి మనుషులెవ్వరును రాలేదు. దాసి యిదంతా గ్రహించి, ఆయన 'ఇంక మీదగ్గర ఏమీ లేదు' అన్నప్పుడే మీ ధనం మాయమైపోయినది. మీరు అతనిని మోసగింపతలచి, మీరే మోసపోయినారు. ఇప్పటికైన బుద్ధి తెచ్చుకోమని' ఆమె సలహాయిచ్చింది. శంకరదాసయ్యను మరల చూచుటకు దేవరదాసయ్యకు మొఖంచెల్లక, రాత్రే తన శిష్యులతో ఆ గ్రామం వదలి వెళ్లిపోయినాడు.

## 34. జగదేకమల్లుడు

జగదేకమల్లుడు అనే మహారాజు తన రాజధాని నగరంలో ఒక విష్ణ్వాలయం కట్టించినాడు. అతడు శంకరదాసయ్య మహిమను విని ఈ పనిచేసినాడు. అతడు ఆ ఆలయంలో ఉగ్రనరసింహస్వామి విగ్రహం ఉంచినాడు. శంకరదాసయ్య నిజంగ శివభక్తుడయిన, మా ఉగ్రనరసింహ

ఎడమచేతితో కంచుగంటను వాయిస్తూవచ్చేవాడు. తన సమీపానికెవ్వరు రావద్దని, ఇవి శివభక్తుల బట్టలు కావున తాకరాదనేవాడు. ఎవ్వరైన తాకితే వారితలను ఈ గొడ్డలితో నరుకుతానని అరుచుకుంటూ వేగంగా నడుస్తూ పోయేవాడు. దారిలో వస్తున్న ప్రజలు, భయపడుతూ దూరంగా అతనినుండి పక్కలకు పోయేవారు.

ఒకనాడు మాచయ్య కెదురుగ వచ్చిన ఓ మనిషి తలనరికినాడు. దీనిని చూచిన జనులు భయపడి రాజుకు ఫిర్యాదుచేసినారు. రాజు ఒక ఏనుగును అతనికెదురుగ పంపినాడు. మాచయ్య దాని తలను మరియు పాదాలను నరికి వేసినాడు. ఇక మహారాజుకీ విషయం తెలిసి తనకు ప్రాణభయం పట్టుకొంది. బసవేశ్వరుని వేడుకొనినాడు. బిజ్జలమహారాజును చంపవచ్చుచున్న మాచయ్యను తన తప్పును క్షమించమని ప్రాధేయపడినాడు. బసవేశ్వరుని అహంకారాన్ని మాచయ్య తొలగించదలచినాడు. బసవేశ్వరుని ఎదుటనే కొన్ని నీళ్లు తీసుకొని మంత్రించగ అవి బంగారం, ముత్యాలుగ మారాయి. వాటిని భక్తులకిచ్చినాడు. ఇది చూచి బసవేశ్వరుడు అతని మహిమకు ఆశ్చర్యపడినాడు. ఇంతవరకు తనే గొప్పవాడనుకొంటున్న బసవేశ్వరుడు అతనిని శరణువేడినాడు. అహంకారాన్ని విడచిపెట్టినాడు. అంతట బసవేశ్వరుడు, మాచయ్యలు ఇరువురు గురుశిష్యులవలె చాలకాలం మహాశివభక్తులుగ ఖ్యాతిపొందినారు.

## 33. శంకర దాసయ్య

ఒకప్పుడు 'శంకరదాసయ్య' అని గొప్ప శివభక్తుడుండినాడు. ప్రతిదినం అతడు బొంతలు (దళసరిపరుపులువంటివి) కుట్టేవాడు. వాటిని అమ్మగ వచ్చిన ధనంతో ధాన్యంకొనేవాడు. వాటిని దంచి ఆహారంగా వండి ఎంతమంది భక్తులు వచ్చినా వడ్డించేవాడు. స్వల్పమైన ధాన్యంతో అంతమంది భక్తులకు అన్నదానం చేసేవాడు. సంతృప్తులను కావించిన దాసయ్యకీర్తి నలుదిశలా వ్యాపించింది.

# 36. ఏలేశ్వరుకేతయ్య

కేతయ్య మహాశివభక్తుడు. తన కుటుంబసభ్యులకు, ఇంటిలోగల పెంపుడు జంతువులకు సహితం మెడలో శివలింగాలు కట్టినాడు. అన్నింటిని సమానంగా చూచుచుండినాడు. ఆ ఊరి మరోమతస్థులు అతనికిగల కీర్తిని సహించలేక ఈర్ష్యతో అతని విత్తనగాదె బుట్టలకు నిప్పుపెట్టగ అవి పూర్తిగ కాలిబూడిద అయింది. కొన్ని దినములుపోయాక, తొలకరి మొదలయింది. అందరు పొలంలో విత్తనాలు చల్లుకొనుచుండగ, కేతయ్య ఆ కాలిన బూడిదను చల్లెను. ఇది ఆ ఊరివారు చూచినారు. అందరి చేలలో మొలకలు వచ్చినట్లే కేతయ్య పొలంలో మొలకలు వచ్చినవి. ఇంకొన్ని దినాలకు అందరిపంట బాగా ఏపుగ పండినట్లే కేతయ్య పొలం బాగా ఏపుగ పెరిగింది. ఇది, పడని అన్యమతస్థులకు గర్వం దెబ్బతినింది.

మరల ఎట్లయిన కేతయ్యకు బుద్ధి చెప్పతలచినారు. ఆ ఇతరమతస్థులు ఆ పశువుల కొట్టంలోకి ప్రవేశించినారు. వాటి మెడలోగల లింగాలన్నీ తీసివేసినారు. వాటిని ఊరికి దూరంగా తీసుకొని వెళ్ళి వదలిపెట్టినారు. శివమహిమవల్లనేమోగాని అవి ఆహారం ముట్టుకొనక కళ్లవెంబడి కన్నీరు కార్చుచుండినవి. అంతట వారు మరల వాటిని పశువుల కొట్టంవద్దకు తీసుకొచ్చివదలినారు. పనివారు వాటికి గడ్డి, కుడితి మొదలగు వాటినిపెట్టినా ముట్టుకోలేదు. ఇదేమియు కేతయ్య పట్టించుకోలేదు.

ఈ విధంగా ఆహారం ముట్టుకొనక, రెండురోజులు గడిచినవి. అవిబాగా కృశించిపోయినవి. ఈ విషయం పనివాండ్రు కేతయ్యకు చెప్పినారు. అపుడు అంతా చూచి, కేతయ్య అక్కడే పడి ఉన్న లింగాలను తీసి వాటిమెడకు కట్టమనినాడు. వారట్లుచేయగ, అవి కన్నీటి ధారలనాపి, గడ్డిని తిని, కుడితిని త్రాగి పరమానందంతో చెవులు, తోకలనాడించుట చూచి అందరూ పరమానందభరితులైనారు, అవి ప్రాణలింగాలు లేక ఎట్లు సత్యాగ్రహంచేసినవో అని ఆశ్చర్యపోయినారు.

స్వామి విగ్రహం ఎదుట ఒక్క నిమిషం నిలబడమనినాడు. అంతట ఆ విగ్రహం ఎదుట నిల్చొనెను. అతడు శివుని ప్రార్థించగ అచట శివలింగం వెలసింది. అందరూ ఆశ్చర్యపడ్డారు. జగదేకమల్లునితో వచ్చిన మరోభక్తుడు దేవరదాసయ్య గర్వంకూడ అణగిపోయింది. ఈ సంఘటన ముగిసినపిదప తాను ఇరువురి గర్వం నణచితినని శంకరదాసయ్యలో కూడ కొంతగర్వం కలిగింది. అది గ్రహించిన పరమేశ్వరుడు అతనికి పూర్వమొసంగిన 'జ్ఞాననేత్రం' ఉపసంహరించినాడు. అంతటితో శంకరదాసయ్య తన తప్పును గ్రహించినాడు. ఇంక అధిక భక్తిశ్రద్ధలతో పరమేశ్వరుని కొలవసాగినాడు.

## 35. గుడ్డవ్వ

ఒకానొకప్పుడు ఒక నగరంలో ఒక వృద్ధ మహాభక్తురాలు నివసించుచుండేది. ఆమె ముసలితనంచే, కన్నులు కనపడకుండుటచే ఆమెను అందరు 'గుడ్డవ్వ' అని పిలిచేవారు. ఆమె కుష్ఠురోగి, శివుడే తనకు దిక్కని పరమశివుని కొలుచుచుండేది. ప్రతి దినం మాలవాడలో మాత్రమే బిచ్చమెత్తుకునే గుడ్డవ్వ ఒకరోజు దారితప్పి ఉన్నత కులస్థులుండే వీధికిపోయింది. ఆమెను అందరు అసహ్యించుకొని నిష్ఠురాలాడినారు. ఇక పక్క గ్రామంలోనున్న సోమేశ్వరాలయానికి పయనమయింది. కళ్ళు కనపడకపోవుటచే ఆ ప్రయాణంలో ఒక కాలువలో పడింది. మరణించుటకు సిద్ధంగా ఉన్న ఆమెను పరమేశ్వరుడు రక్షించినాడు. ఆమెతో ఇంకా నీవు కైలాసానికి వచ్చే సమయం ఉందన్నాడు. అంతేగాక, సంపూర్ణ ఆరోగ్యవతిగ నుందువని కనుచూపునిచ్చినాడు. ఆ కుష్ఠువ్యాధి, నిన్నసహ్యించుకున్నవారికి వచ్చునని పలికి అదృశ్యమయింది. ఆమెను నిందించినవారికి ఆ కుష్ఠువ్యాధి వచ్చి సోకింది. అంతట వారు తమ తప్పును తెలుసుకొని ఆమెకాళ్ళపై పడినారు. ఆమె వారికి పునః ఆరోగ్యం ఈయవలసిందిగ శివుని ప్రార్థించింది. వారందరు ఆరోగ్యవంతులుకాగా, అవ్వకు మరింత పేరు ప్రఖ్యాతలు వచ్చినవి.

మార్గమధ్యం చేరేసరికి బాగా మిట్ట మధ్యాహ్నమయింది. అంతట ఒక శివభక్తుని ఇంటికి వెళ్లినాడు. రేమయ్య ఆ ఇంటిలోగల శివలింగాన్ని పూజించి ప్రసాదాన్ని ఆ ఇల్లాలి చంకనున్న బాలునికి కూడపెట్టినాడు. భోజనానంతరం రేమయ్య వారివద్ద శెలవు తీసుకొంటూ, ముద్దుగ నున్న ఆ పసిబాలుని ఎత్తుకొని ముద్దాడి బయలుదేరినాడు.

ఇట్లుండగ, ఆ రోజు సాయంత్రమే, ఆ ఇంటి పెరటిలోగల పిడకల కుప్పనుండి నాగుపాము పైకి వచ్చి పసిబాలుని కాటువేయగ అతడు మరణించినాడు. 'ఇక ఈ బాలునికి మరణం ఇప్పుడే వ్రాసి పెట్టివుంది కాబోలు, అనుకొనినాడు. శివాజ్ఞలేనిదే చీమైన కదలద'ని తలంచి, పక్కింటివారికయిన తెలియనీక ఆ బాలుని శవాన్ని పాతిపెట్టినాడు. రేమయ్య తన గురువున్న గ్రామానికిపోయి, అతనికి పూజలు చేసినాడు. ఆయన అనుమతితో తన ఊరు బయలుదేరినాడు. సరిగా ఆ బాలుడు మరణించిన ఏడవరోజుకే, ఆ గ్రామంచేరి ఆ గృహస్థుని ఇంటికి వెళ్లినాడు. ఆ యజమాని, తన భార్యతో కలసి ఆదరించి అతనికి ఆతిథ్యమిచ్చింది. మునుపువలె 'రేమయ్య' ఇంటిలో శివలింగానికి పూజచేసి, ప్రసాదం ఇచ్చేందుకుగాను సిద్ధమవగ ఆ బాలుడు గుర్తువచ్చి, వారలను అడిగినాడు. అంతట జరిగింది వివరించినారు. బాలుని పాతిపెట్టిన గొయ్యి త్రవ్వించి, శవాన్ని పైకి తీసినారు. అంత ఆ శవంపై అప్పుడే లింగ అభిషేకం గావించిన నీటిని చల్లి, శవం శరీరమంతా విభూతిని 'రేమయ్య' పూసినాడు. బాలకా! ప్రసాదం తీసకుందువుగాని లేచి రమ్మనినాడు'. బాలుడు నిద్రలేచిన వానివలె లేచి 'రేమయ్య' పాదాలపై పడి నమస్కరించినాడు. రేమయభక్తి, కీర్తి, ప్రభావం దశదిశల వ్యాపించింది.

## 39. సూరసానమ్మ

'పోరండ్ల' అనుగ్రామంలో 'సూరసానమ్మ' అను మహాభక్తురాలుండెను. భర్త మరణం అనంతరం, ఆమె శివభక్తులను మరింత ప్రీతిగ ఆదరించుచుండింది. ఆమె స్వతంత్రంగ జీవిస్తూ మంచిపేరు

# 37. గురుభక్తయ్య

'మల్లన్న' అను గురువువద్ద 'భక్తయ్య' అను ఒక శిష్యుదుండినాడు. గురువునే దేవునిగ భావించి అతనికి మల్లన్న అన్ని సేవలు చేయుచుండేవాడు. ఒకనాడు తెల్లవారు సమయంలో యధావిధిగ మేల్కొని గురువును పూజించే నిమిత్తం పూలను తెచ్చుటకై బయలుదేరినాడు. అతనికి అనుకోకుండా గురువుగారి పాదుకలు అతనికాళ్లకు తగినవి. అపరాధం జరిగిందని వెంటనే కత్తితో ఆ కాళ్లను నరుకుకొన ప్రారంభించినాడు. గురువు మల్లన్న వెంటరాగ, అతని పాదములపైపడి క్షమింపమనినాడు. అంతట నరుకుకున్న అతని పాదములు అతుకుకొన్నవి. 'భక్తయ్య' పేరు. ప్రఖ్యాతులు దశదిశల వ్యాపించినవి. ఇదిచూచి మిగతశిష్యులు అసూయపడినారు. గురువుకు ఈ విషయం తెలిసింది. వారికి పరీక్షపెట్టినాడు.

అక్కడే తను నిత్యం పడుకొనే మంచంపై ఒక్కొక్కరును కూచోమని ఆజ్ఞాపించినాడు. కాని వారెవ్వరు కూచోలేక గురువుగారి మంచంపై కూచొనుట పాపమనినాడు. కాని 'భక్తయ్య' గురువు ఆజ్ఞనుపాటించి, మంచంపై కూచొనినాడు. అదేవిధంగా గురువు తన యింటిముందు శూలం పాతించి దాని నెక్కమనినాడు. అందుకు కూడ వారు ముందుకురాలేదు. కాని 'భక్తయ్య' అది పరమేశ్వర ఆజ్ఞగ భావించి ఆశూలం మీదికి ఎక్కినాడు. అంతట గురువుమల్లన్న ఇతని చరిత్రకు, సద్భక్తిని కని విని మీరు అసూయపడుతున్నారుకాని, అతని సద్గుణములు మీరేల అలవరచుకొనరు? అని ప్రశ్నించి, నా ఆజ్ఞ ఇతనికి ప్రాణప్రదం, మీకు అందరికి అపహాస్యం. అని గురువువారందరికి చీవాట్లు పెట్టినాడు. అంతట శిష్యులు పశ్చాత్తాపహృదయులై గురువు క్షమాపణకోరి అతని పాదాలపై పడినారు.

# 38. కదిరె రేమయ్య

పూర్వము కదిరె రేమయ్య అను మహాశివభక్తుడుడినాడు. అతడొకనాడు తన గురువుగారి దర్శనార్థం బయలుదేరినాడు. పొరుగూరుపోతూ

అతని ఇంటిముందు నిలచినాడు. అంతట అతనిని భోజనాని కాహ్వానింపగ తాను 'ఆవుపెయ్యి' మాంసం తప్ప మరేమి ముట్టనని నాడు. అదిలేనిచో మరో ఇంటికి భోజనానికి వెళ్ళెదననినాడు. అంతట దేవయ్య అతని కోర్కెపై మాంసం వడ్డించి, అతని కోర్కెపై తానుకూడ భుజించినాడు. ఈ విషయం ఊరివారందిరికి తెలిసి, అతనిని శిక్షించి వెలివేయదుమనే నిర్ణయానికి వచ్చినారు.

సాయంకాలమయ్యేసరికి ఊరివారందరు దేవయ్య వద్దకు వచ్చి 'అతడు అపరాధం చేసెనని, తక్షణం ఊరువిడిచి పొమ్మనినారు. దేవయ్య అందుకంగీకరించి ఇల్లు ఖాళీచేసి గ్రామపొలిమేరలోగల ఓ పెద్ద వృక్షం కింద తలదాచుకొనినాడు. అంత ఆ రాత్రి గ్రామంలో అనేక విపరీతాలు జరిగి జంతువుల అరుపులతో భయానకమయినది. శివాలయాలలోగల శివలింగాలన్నీ మాయమయి దేవయ్య వద్దకు చేరినవి. ఈ సంఘటనతో ఊరివారంత భయపడి, పశ్చాత్తాపంతో అతని పాదాలపై పడినారు.

## 41. మాదర దూడయ్య

ఒకానొకప్పుడు 'మాదర దూడయ్య' అనే మహాశివభక్తుడుండినాడు. ఊరివెలుపల పొలంలో ఒక చిన్న కుటీరం నిర్మించుకొనినాడు. అందు నివసిస్తూ నిత్యం శివలింగార్చనపరుడైయుండినాడు. ఒకనాడు ఆ గ్రామనివాసి, కుష్ఠువ్యాధితో బాధపడేవ్యక్తి మరోగ్రామానికి పోయినాడు. తిరిగి వచ్చుచుండగ మధ్యే మార్గంలో బాగా చీకటిపడింది. బాగా చీకటిపడి, చిన్న చిన్న చినుకులుకూడ పడుచుండినవి. ఆ కుష్ఠువ్యాధి వ్యక్తి దూడయ్యగారి కుటీరం సమీపాన చిన్న నీటిగుంటలో పడిపోయినాడు. కాళ్లు చేతులు గుంజుకొంటూ ఎట్లో బయటపడి ఇంటికిపోయినాడు. బురదంటుకున్న శరీరభాగాలను కడుగుకొని రాత్రి గాఢంగ నిద్రించినాడు.

మర్నాడు దయముననే లేచి ఇంకను కొన్నిచోట్ల అంటి ఉన్న ఎండిపోయిన బురదను కుడుగుకొనినాడు. శరీరంపై కుష్ఠుపుండ్లేమి

గడిస్తున్నందుకు ఊరిలో వారు ఎంతో అసూయపడసాగినారు. అంతటితో ఊరుకొనక, ఆ ఊరి మహారాజుకు ఆమెపై లేనిపోని చాడీలు చెప్పినారు. రెండు, మూడు దినముల పిమ్మట, ఓ శివభక్తుడు ఆమె ఇంటికి భిక్షకువచ్చినాడు. సూరసానమ్మ అతని పాదాలు కడిగి, ఆ నీటిని తనశిరస్సుపై చల్లుకొనింది. అతనికి భోజనం పెట్టి సంతృప్తుని గావించింది. ఇదంతా చాటున ఉండి గమనిస్తున్న ఆ ఊరివారు ఆ ఇంటి తలుపులకు గొళ్ళెంవేసినారు. తాళాలు తగిలించి రాజుగారిని పిల్చుకు వచ్చినారు.

అంతట మహారాజు, ఊరిజనులు ఇంటి తలుపు సందులనుండి ఏమి జరుగుతున్నదో చూడసాగినారు. ఇక భరించలేక ఆ ఇంటిని కూలద్రోయ తలపెట్టగ, సూరసానమ్మ ఇంటి తలుపు తీసుకొని, మీరందరు ఎందుకు గోల చేయుచున్నారు. ఇతడు మరో ఉద్దేశ్యంతోరాలేదు. మహాశివభక్తుడు. మీకు సరిగ కనిపిస్తోందా? అతడు దొరికినచో వచ్చి పట్టుకోండనినాడు. అందరు లోపలికి ప్రవేశించిచూడగ అతిథిలేదు. కన్పడకపోవుటచే ఆమె ఎక్కడో దాచిపెట్టినదని నిష్ఠూరపుమాటలాడసాగినారు.

ఇంతకు మునుపు ఆ అతిథి కూర్చున్న స్థలంలో ఒక దివ్యలింగం వెలసి నూతన తేజముతో ప్రకాశించుచుండినది. ఆదృశ్యమునకు రాజుతో సహా ఆ ఊరి జనమంతా సంభ్రమాశ్చర్యములలో మునిగినారు. ఏమి జరుగునో ఇంకానని భయపడసాగినారు. ఓ రాజా! ఓ జనులారా! నాయింటిలో భోజనం ఆరగించిన జంగముడీయనే. నా ఇలవేల్పు ఈయనే! నా రక్షకుడు ఈయనే! అంటూ కన్నులనుండి ఆనందబాష్పములు రాల్చుతూ భక్త్యావేశంతో పలికింది. అంతట రాజుతోసహా అందరు ఆమెను కీర్తించినారు.

## 40. భోగిదేవయ్య

ఒకప్పుడు ఓ అగ్రహారంలో 'భోగిదేవయ్య' అనే శివభక్తుడుండేవాడు. సాక్షాత్తు పరమశివుడే అతనిని పరీక్షింపదలచి, భిక్షకొరకు జంగమవేషంలో

మా పరమేశ్వరుడు అయిన లింగమూర్తికే మొక్కితినని బలవంతంగ తన కనురెప్పలనెత్తి చూడగ ఆశ్చర్యంగ సోమన్నకు దృష్టివచ్చింది.

ఎదురుగవున్న 'జైనతీర్థం'కరుని విగ్రహం శివలింగంగా మారిపోయినది. ఆ లింగాన్ని కౌగలించుకొని సోమన్న ఆవేశంతో లోకాన్ని మరచి పరమేశ్వరుని అన్ని విధాల స్తుతించినాడు. సోమన్న భక్తికి జైనులు ఆశ్చర్యం పొంది నాటినుండి జైనమతంవీడి శివభక్తులైరి.

## 43. వైజకవ్వ

కన్నడదేశంలో 'పరమగె' అను పురంలో 'వైజకవ్వ' అనే ఒక శివభక్తురాలుండేది. ఆమె ఎంత శివభక్తురాలో, ఆమె భర్తకూడ అంతటి జైనభక్తుడు. ఒకనాడు ఆమె భర్త ఐదువందలమంది జైనభక్తులను తనయింటికి భోజనాని కాహ్వానించినాడు. అంత అతడు ఆమెకు వారికోసం భోజనం వండమని చెప్పి తాను వారిని పిల్చుటకై జైనపీఠానికి పోయినాడు. ఆమె ఇంత కష్టపడిచేసి, ఈ భోజనం వారికి వడ్డించే బదులు, ఏ జంగమభక్తులకు పెట్టిన ఎంతో బాగుండునని మనస్సులో అనుకొనినది. అనుకున్నదే తడవుగ పరమేశ్వరుడు మాయాజంగమరూపంలో అచ్చట ప్రత్యక్షమయినాడు. ఆమె అంతటవారందరికి తయారుచేసిన వంటకాలన్నింటిని పరమేశ్వరుడు సుష్టుగ భుజించి ఆ వంట పాత్రలన్నీ ఖాళీచేసినాడు. ఇంతలో ఆమె భర్తవచ్చినాడు. వెంటనే మాయజంగం అదృశ్యుడయినాడు.

ఆమె భర్తమహాకోపంతో, 500 మందికి తయారుచేసిన భోజనం ఎవరికో పెట్టితివని ఆమెను కొట్టసాగినాడు. జైనులు అంతలో వచ్చినారు. వారు వచ్చుటతోనే ఆమె భర్త ఆమెను మరింత కొట్టసాగినాడు. ఆమె శరీరమంతా గాయాలై రక్తం కారుచుండినది. ఆ భోజనం ఎవరికి పెట్టితివో చెప్పమని ఇంకా కొట్టుచుండినాడు. ఆమె పరమశివుని తలచుకుంటూ ఆ దెబ్బలను ఓర్పుతో తట్టుకోసాగింది. ఆమె దెబ్బలు ఆ జైనులలో ముఖ్యుడయిన ఆచార్యునికి తగలసాగినవి. అవి భరించలేక అతడు

కన్పించక, ఓ యువకుని శరీరంవలె కన్పించింది. ఇదంత మాదర దూడయ్య చలవేనని అతడు గ్రహించినాడు. ఆ దూడయ్య అందులో స్నానంచేయగ, అతని స్పర్శ, భక్తి పుష్పభావమువలననే ఆ నీటికి అంత మహిమ ఉన్నదని, వెళ్ళి అతని పాదాలపై పడినాడు. 'నేను తక్కువ కులంవాడిని, మీరు ఎక్కువశ్రేణి కులస్థులు, నా పాదాలు తాకొద్దు. లెమ్మని అతనిని పైకి లేవదీసినాడు. అతని కోరికమేరకు అతనిని తన శిష్యునిగ స్వీకరించినాడు.

## 42. సోమన్న

'హళగిరి' అను పట్టణమున 'సోమన్న' అను మహాభక్తుడుండినాడు. నిత్యం శివలింగదర్శనం కానిదే ఆహారం ముట్టడు. ఇలా కొన్ని సంవత్సరాలు గడిచినవి. ఆ నగరాన్ని అతడొక్కడే 'శివభక్తుడు' మిగిలినవారందరు జైనమతస్థులయినారు. సోమన్న మహాపరాక్రమవంతుడైనందున, వారతనిని ఏమి చేయజాలక అతనిని పరాభవించవలెనని తలచి సమయంకోసం వేచివుండినారు.

ఇట్లుండగ దురదృష్టవశాన 'సోమన్న'కు వృద్ధాప్యం దానితోబాటు చూపు తగ్గిపోయి శివాలయానికి పోలేక, ఇలా నిత్యకార్యక్రమం ఇక భంగమయినదని విచారించుచూ, నిత్య ఉపవాసంతో రెండు రోజులు గడిపాడు. అంతట జైనులు ఇదే అవకాశమని తలచి, అతనిని శివాలయానికి తీసుకువెళ్ళెదమని చెప్పి, కన్నులతో చూడలేకపోయిన చేతులతో తాకి భోజనం చేయువచ్చు'నని పలికినారు. కాని అట్లు చేయకవారు 'జైనాలయము'నకు తీసుకుపోయినారు.

శివాలయానికి వచ్చితిమని, శివాలయంలో శివలింగం ఎదురుగానే ఉన్నామని, ఆ లింగాన్ని తాకి నమస్కరించమనినారు. అతడట్లే చేసి ధ్యానం చేయుచుండగ అది శివలింగంకాదని, అది మాజైనేశ్వర విగ్రహమనినారు. నేటినుండి నీవు మాలోకలిసిపోయినట్లేనని, మా దేవుడు నీకు తొందరలోనే దృష్టినిచ్చునని నారు. సోమన్నకు మహాకోపంవచ్చి, అది జైనవిగ్రహంకాదు,

లింగంలో ఐక్యంనొంది, శివలింగం మూసుకుపోయింది. అరియముని వస్త్రం మాత్రమే వారికి చేతికి చిక్కింది. ఈ విషయంను మహారాజుకు తెలుపగ, అందరూ అరియముని భక్తికి శివానుగ్రహానికి ఆశ్చర్యం పొందినారు.

## 44. శివలెంకమంచయ్య

దక్షిణభారతీయుడైన 'శివలెంకమంచయ్య' పరమశివభక్తుడు. ఇతడు కాశీమహానగరానికి వెళ్ళినాడు. అచట స్థిరనివాసమేర్పరచుకొనినాడు. పరమశివుని పరమానందంతో నిత్యం కొలుచుచుండినాడు. ప్రతి దినం తన చేతి పదివ్రేళ్లను నరికి శివుని కర్పించేవాడు. అవి తిరిగి మొలకెత్తుచుండేవి. అతడిట్లు చేయుచూ శివభక్తి ప్రభావమిట్టిదని చాటేవాడు. ఇది చూచిన మరో మతస్థులు తమతో వాదానికి రమ్మనిరి. ఆ వాదంలో మంచయ్యదేపైచేయి. ఇక ఆ మతస్థులు కలత చెందినారు. ఇతని నెట్లైన తమ కన్న ఇతని భక్తి అంత గొప్పదికాదని నిరూపించదలచినాడు. కాని మంచయ్య వారికి ఆ అవకాశం ఈయక "ఇక్కడ విష్ణ్వాలయంలో బిందు మాధవస్వామికలడు. శివకేశవులు ఎటువంటి భేదంలేదు. ఇరువురు ఒకటే నను విషయం మీకు తెల్సిందే. కావలిస్తే చూడండని "ఓ మాధవా! నీవు పార్వతీ పరమేశ్వరులకు పుట్టిన బిడ్డవేనని కొందరు పెద్దలు చెప్పుదురు. కావున నీవు పార్వతీపరమేశ్వరుని నమస్కరించమ'ని నిన్ను ప్రార్థిస్తున్నాను. అనగానే అంతట, ఆ బిందుమాధవుని విగ్రహం అందరు చూస్తుండగా విశ్వేశ్వరాలయం లోని శంకరునిపాదాలవద్దకేగినది. అది నేటికిని అట్లేయున్నది. ఇది చూచి అందరూ మంచయ్య శివభక్తిని వేనోళ్ళ పొగడినారు.

## 45. ఉద్భటుడు

'పల్లకి' అనుపురంలో 'ఉద్భటుడు' అనే హీనకులం వాడుండినాడు. అయిననేమి అతడు మహాశివభక్తుడు. అంతట 'భోజుడ'ను బ్రాహ్మణుడు అతని పవిత్ర జీవనాన్ని మెచ్చి అతనికి శిష్యుడయినాడు. అంతేగాక అతనితో

గావుకేకలు పెట్టినాడు. నీ భార్య మహిమగల శివభక్తురాలు, ఆమెకు నీకు యికపొత్తు కుదరదని ఆమెను విడచిపెట్టమనినాడు.

అంతట ఆ బ్రాహ్మణుడు ఆమెను జైనాలయానికి రమ్మనగ ఆమె నిరాకరించినది. అయినను ఒప్పించి ఆమెను ఆ ఆలయమునికి తీసుకుపోయినాడు. అచట జైనవిగ్రహం శివలింగంగా మారినది. ఆ ఆలయం శివాలయంగ మారినది. అంతట అవ్వ అచటనే ఉండి స్వామికి సేవచేస్తూ కొన్నాళ్లకు శివసాయుజ్యం పొందింది.

## 43. అరియముడు

తొల్లి 'ఆరియముడు' అనే ఒక మహాశివభక్తుడుండేవాడు. అతడు ఎదుట శివనామం తప్ప మరో నామంపఠిస్తే అతని తలనరికేవాడు. ఇట్లుండగ ఒకనాడు ఒక బిచ్చగాడు 'హరహరమహాదేవా' అంటూ 'బిక్షాందేహి' అనేవాడు. అంతట అతడు కొంత భోజనం తెచ్చి అది అతని జోలెలో వేయగ, కొంత నేలపైపడెను. 'అయ్యో' అంటూ అతడు మరోదైవాన్ని తలచేవాడు. వెంటనే అరియముడు మహా కోపోద్రేకంతో ఆ బిచ్చగాని మెడపైకత్తితో పొడవగ అతడు మరణించినాడు. ఆ ఊరిలోని వారందరు ఈ విషయాన్ని మహారాజుకు ఫిర్యాదు చేసినారు. అంతట అరియముని విచారించగ నేరం అంగీకరించినాడు. అంతట మహారాజు అతనికి ఉరిశిక్షను విధించినాడు.

అంతట అరియముని ఉరితీసేందుకు ఊరి చివరనగల ఊరితీసే ప్రదేశానికి వెళ్తుండగ, మధ్యలో ఒక శివాలయం కన్పించినది. అంతట అరియముడు వారినుండి తప్పించుకొని, శివాలయంలోనికి వెళ్ళి శివలింగంపై పడి ప్రార్థించుచుండినాడు. ఇంతలో భటులు ప్రవేశించి అరియముని తీసుకువెళ్లేందుకురాగా శివలింగం రెండుగ విడిపోయి, అందు అరియముడు ప్రవేశించినాడు. భటులు పట్టుకొన ప్రయత్నించగ అతడు

సహపంక్తి భోజనం చేస్తుండినాడు. ఇది ఆ ఊరిలోనివారికెవ్వరికీ నచ్చకపోయినది. ఇట్లుండగ ఉద్భటుడు ఒక రోజు హఠాత్తుగ మరణించినాడు. అంతట తన గురువుకు భోజుడు 'దహన' సంస్కారం కావించినాడు.

ఆ సంస్కారం ఆ ఊరిబయట గల పెద్ద మట్టిచెట్టు వద్ద శ్మశానంలో కావించినాడు3. అప్పటినుండి ఆచెట్టునుండి భయంకరమైన ఏడుపు వినిపించసాగినది. ప్రజలందరు భయపడి మహారాజుకీ విషయం ఫిర్యాదు చేసినారు. అంత మహారాజు అందరూ కలసి ఆ చెట్టు వద్దకు వెళ్లి "ఓ శరీరంలేని భూతమా! ఎందుకు ఏడ్చుచున్నావు?" అనగా తాను ఒక శాపగ్రస్తనని, నా శాపం ఉద్భటుని శవదహనపొగను వాసన చూచిన శాపం తొలగునని నన్ను శపించినవాడు" చెప్పినాడు. నేను ఆహారం నిమిత్తం మరోచోటికి వెళ్ళాను. దహనసమయంలోలేను. అందుచేత ఆ పొగను వాసన చూడలేకపోతిని. అందువలన నా శాపం తీరలేదు. అందుచేత ఏడ్చుచున్నాన'నినాడు. అప్పుడు మహారాజు మిగిలిన ఉద్భటుని అస్తికలు మరోసారి దహనం చేయించగ, పొగవెల్వడినది. అంతట ఆ భూతం ఆ పొగను వాసన గ్రహించినది. పిశాచరూపం వదలి కైలాసానికేగినది. ఉద్భటుని మహిమను అందరూ కీర్తించినారు.

* * *